ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 08-09- 2026 | సంపుటి: 17, సంచిక: 157, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

తొలిరోజే ఉద్రిక్తత

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు అనుచిత వ్యాఖ్యలు

నల్ల దుస్తులపై నినాదాలతో వచ్చిన బీఆర్ఎస్ - సభ్యులను అడ్డుకున్న పోలీసులు.. తీవ్ర వాగ్వాదం

తాతా మధు బర్తర్‌ఫకు సీఎం రేవంత్ ప్రతిపాదన - సభలో మద్దతు తెలిపిన బీజేపీ, ఇతర పార్టీలు

బర్తరఫ్‌కు మండలి చైర్మన్‌ను కోరుతూ నేడు తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజాకలం) :

శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా తొలిరోజే రణరంగాన్ని తలపించింది.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న నల్ల దుస్తులు ధరించి, ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీకి వచ్చారు.. స్పీకర్ ఆదేశాల మేరకు లోపలికి అనుమతించేది లేదని, చొక్కాలు మార్చుకుని రావాలని పోలీసులు స్పష్టం చేశారు! ఈ సందర్భంగా, అసెంబ్లీ గేటు బయట పోలీసులు, బీఆర్ఎస్ సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదాలు, తోపులాటలు జరిగాయి! పలుమార్లు ఉద్రిక్తత చోటు చేసుకుంది! హరీశ్ రావు చొక్కా విప్పేసి సభలోకి వెళ్తానని పట్టుబట్టారు! పోలీసులపై పలువురు బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పోలీసులపై మండిపడ్డారు! "మమ్మల్ని అడ్డుకోవాలని ఆ స్పీకర్ గాడు చెప్పాడా!? ఏ లం.. కొడుకు మీకు అధికారం ఇచ్చింది!?" అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు! ఇక, తన ముఖం, చేతులపై పోలీసులు

తరువాయి 2వ పేజీలో...

ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాల్సిందే

బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం

అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజాకలం) :

"కన్నతల్లిని అవమానకరంగా మాట్లాడితే.. ఏ కొడుకుకైనా రక్తం మరగదా? స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మనసు గాయపడేలా బీఆర్ఎస్ వ్యవహరించింది. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కు కలిగిన అవమానం కాదు. మాతోపాటు సభకు, యావత్ తెలంగాణ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానమని, సభాపతిని గౌరవించటం మన సంప్రదాయమని, అలాంటి స్పీకర్‌పై సభ్య సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వ్యాఖ్యలు చేయటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను సభకు జరిగిన అవమానంగా భావించి సోమవారం అసెంబ్లీలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అనుచిత భాషతో దూషించటం క్షమించరాని నేరమని మండిపడ్డారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారని, ఇది దళితులకు మాత్రమే జరిగిన అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు కలిగిన అవమానమని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఇది చీకటి రోజని అన్నారు. "బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని, దళిత బంధు ఇస్తామని నమ్మించి.. ఓట్లు వేయించుకొని కేసీఆర్ మోసం చేశారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఖమ్మంలో గిరిజనులకు బేడీలు వేయించి నడిబజార్లో నడిపించారు. సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్కను ప్రధాన ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించారు. అందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లోబరుచుకొని పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. దళితుడిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోయారు" అని గుర్తు చేశారు. ఫాంహౌజ్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో భాష గురించి మాట్లాడారని, ఒకవేళ ఆయన సభకు వస్తే.. చట్టసభల్లో మాట్లాడే భాష, ప్రజా వేదికల్లో మాట్లాడే భాషపై చర్చ పెడదామని భావించానని తెలిపారు. భాషపై స్వీయ నియంత్రణ పెట్టుకోవాలని, సభ్యులు అనాగరికంగా మాట్లాడటాన్ని నియంత్రించాలని, విశృంఖలత్వం, అడ్డగోలుతనం, ఏం మాట్లాడినా చెల్లుతుందనే అహంకారం పోవాలని స్పష్టం చేశారు. "నేను 20 ఏళ్ల రాజకీయ జీవితంలో రాజ్యసభ

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



రాష్ట్రంలో 'సర్' గడువు పొడిగింపు

క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అక్టోబరు 7 వరకు అవకాశం

నవంబరు 5 వరకు నోటీసులు, విచారణ.. 9న తుది జాబితా

సవరించిన షెడ్యూల్ విడుదలచేసిన ఎన్నికల సంఘం



హైదరాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజాకలం) :

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును పొడిగిస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది.క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణతో పాటు వాటిపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కారం, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సంబంధించిన గడువు తేదీలను సవరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

తరువాయి 2వ పేజీలో...

సీతక్క కంటతడి

ఎమ్మెల్సీపై చర్యలకు అసెంబ్లీలో తీర్మానం?

మండలి సభ్యత్వం రద్దుకు అధికార పార్టీ డిమాండ్

మండలికి తీర్మానం పంపిస్తం: స్పీకర్

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజాకలం) :బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తనపై చేసిన వ్యాఖ్యలు బాధించాయని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విచారం వ్యక్తంచేశారు. సభాపతి స్థానంలో ఉన్న తనను ఉద్దేశించి ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోబోమని పేర్కొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సభలో దుమారం చెలరేగిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎదుట చోటుచేసుకున్న ఈ వ్యవహారంపై శాసనసభలో మధ్యాహ్నం చర్చ కొనసాగింది. సభాపతి అని చూడకుండా అసభ్య పదజాలంతో ధూషించిన మధు మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, వివేక్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

గోదావరి పుష్కరాలను అద్భుతంగా నిర్వహిస్తాం

పురాతన ఆలయాల సంరక్షణకు ప్రభుత్వం కృషి

రూ. 200 కోట్లతో పుష్కర అభివృద్ధి పనులు – ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వెల్గటూర్, సెప్టెంబర్ 7, ప్రజాకలం, ప్రతినిధి :

తెలంగాణలోని పురాతన ఆలయాల సంరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా, ధర్మపురిలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో" ఉగ్ర నరసింహస్వామి" ఆలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.

తరువాయి 2వ పేజీలో...

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

ఆటో ఛార్జీల పెంపునకు ప్రభుత్వం సానుకూలం కమిటీ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపు అమలు

లాస్ట్ మైల్ కనెక్టివిటీ లో భాగంగా ఆర్టీసీ ఈవీ ఆటో లు నడిపే ప్రసక్తే లేదు ఇది దుష్ప్రచారం మాత్రమే

ఓలా, ఉబెర్ తరహా లో ప్రభుత్వమే యాప్ ప్రవేశపెట్టడానికి ఐటీ శాఖ తో సంప్రదింపులు జరిపాం

హైదరాబాద్‌లో 18,700 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి శాసన సభ లో బిల్లు ప్రవేశపెడతాం

ఆటో కార్మిక సంఘాల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజాకలం) :

రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కీలక సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాలు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకురాగా.. ఆయా అంశాలపై మంత్రులు, ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు. గత ఆగస్టు 23న జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కూడా సమీక్షించారు.

సమావేశంలో కీలక నిర్ణయాలు, అంశాలు

ఈవీ ఆటోలపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టి లాస్ట్ మైల్ కనెక్టివిటీ పాలసీ తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి కదలికలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతంపేట, గరీబ్ పేట, అబ్బుగూడెంలలో ప్రతిపాదిత భూముల పరిశీలన

ఏఏఐ అధికారులతో కలిసి అటవీ ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

బురదలో నడుస్తూ.. గుట్టలు ఎక్కుతూ అనువైన ప్రాంతాల పరిశీలన

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న విమానయాన కల సాకారం దిశగా కీలక అడుగు

ఖమ్మం సెప్టెంబర్ 07(ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి స్థల ఎంపిక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. గతంలో పరిశీలించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలం కాదని తేలడంతో.. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన ఆరు ప్రత్యామ్నాయ ప్రాంతాలపై కేంద్ర సాంకేతిక బృందం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. సుజాతనగర్ మండలం సీతంపేట, లక్ష్మీదేవి పల్లి మండలం గరీబ్ పేట, అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ప్రత్యేక చొరవతో అధికారులతో కలిసి పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. బురద డొంకల మీదుగా కాలినడకన వెళ్లి, కొండ ప్రాంతాల్లో తిరుగుతూ అటవీ ప్రాంతాల్లోకి ముందుకుసాగారు. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, రన్‌వే నిర్మాణానికి ఉన్న అవకాశాలు,

తరువాయి 2వ పేజీలో...

తొలిరోజే ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి...

రక్కేశారని కేటీఆర్ ఆరోపిస్తే.. తన చీర లాగేశారని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు! తనను మెడపట్టి గెంటేశారని, జుట్టు పట్టుకుని లాగారని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు! మరోవైపు, తాతా మధు వ్యాఖ్యతో అసెంబ్లీకి ముందు స్పీకర్ మనస్తాపానికి గురయ్యారు! ఈ అంశంపై సభలో చర్చకు కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టారు! దళిత స్పీకర్‌ను అవమానించిన తాతా మధును ఎమ్మెల్సీ సభ్యత్వం నుంచి బర్తరఫ్ చేయాల్సిందేనని సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు! ఇందుకు బీజేపీ సహా మిగిలిన పార్టీలు మద్దతు పలికాయి! తాతా మధు తీరును బీజేపీ ఖండించింది! ఆయనను బర్తరఫ్ చేయాలని మండలి చైర్మన్‌ను కోరుతూ మంగళవారం శాసనసభ తీర్మానాన్ని ఆమోదించనుంది! దానిని మండలి చైర్మన్‌కు పంపనుంది! దాని ఆధారంగా ఆయన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది! కాగా, స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కేసీఆర్ ఫాంహౌజ్ ఎదుట దళిత సమాజం మంగళవారం చావు డప్పు కొడుతుందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రకటించారు!

బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్..!

శాసనసభ వర్షాకాల సమావేశాల్లో దూకుడుగా వ్యవహరిద్దామనుకున్న బీఆర్ఎ?సకు తొలిరోజే ఎదురు దెబ్బ తగిలింది! అధికార పక్షంపై ఎదురు దాడి చేద్దామని భావిస్తే.. సీన్ రివర్స్ అయింది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వివాదాస్పద వ్యాఖ్యతో సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లయింది. చివరకు, ఆత్మరక్షణలో పడటం ఆ పార్టీ వంతయింది. దూకుడుగా వచ్చి.. వెయ్యి రోజుల పాలన, ఆరు గ్యారెంటీల అమలు తదితరాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం ఉదయమే నల్ల దుస్తులు ధరించి.. ప్లకార్డులు పట్టుకుని వచ్చారు. అయితే, నల్ల దుస్తులు, ప్లకార్డులపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్లోగన్లు రాసి ఉండటంతో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లడానికి అనుమతించలేదు. దీంతో కేటీఆర్, హరీశ్ రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అక్కడి నుంచే తమ దూకుడును ప్రారంభించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించడం ప్రారంభించారు. పోలీసులు అడ్డుకుంటున్న సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని చూసిన స్పీకర్ మనస్తాపానికి గురయ్యారు. అదే సమయంలో, ప్రభుత్వ విప్‌లు, పార్టీ దళిత ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి.. స్పీకర్‌పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, పోలీసులు వారి విధులు నిర్వహించకుండా కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, పోచంపల్లి, మెట్‌పల్లి సంజయ్, నవీన్ రెడ్డి దాడి చేసిన వైనాన్నీ వివరించారు. తాతా మధుపై చర్యలు తీసుకోవాల్సిందేనని కోరారు. దళిత స్పీకర్ పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. దాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. చకచకా పావులు కదిపారు. మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. తాతా మధు అనుచిత వ్యాఖ్యలు, పోలీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దాడికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌లను తెప్పించుకుని పరిశీలించారు. డీజీపీ, నగర కమిషనర్‌లతో సమావేశమై సమీక్షించారు. దళిత స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సభలో చర్చించాలన్న నిర్ణయానికి వచ్చారు. మరోవైపు, మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసి.. మనస్తాపంతో ఉన్న ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి.. సభలో చర్చ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డినీ ఆయన చాంబర్లో కలిసి.. తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వాస్తవానికి, సోమవారం ప్రశ్నోత్తరాల సమయం తర్వాత సభను వాయిదా వేసి బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో అజెండాను ఖరారు చేద్దామనుకున్నారు. స్పీకర్‌పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ప్రశ్నోత్తరాల సమయం పక్కకుపోయి.. ఈ అంశంపై సభలో చర్చ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాతా మధును శాసనమండలి నుంచి బర్తరఫ్ చేద్దామన్న ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. ఆయన వ్యాఖ్యలను కేసీఆర్, కేటీఆర్ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. దీనికి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

నేడూ కొనసాగనున్న చర్చ

స్పీకర్‌పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాసనసభలో చర్చ మంగళవారమూ కొనసాగనుంది. తాతా మధును శాసన మండలి సభ్యత్వం నుంచి బర్తరఫ్ చేయాలంటూ తీర్మానాన్ని ఆమోదించనుంది. దానిని మండలి చైర్మన్‌కు పంపనుంది. దాని ప్రకారం ఆయన నిర్ణయం తీసుకోనున్నట్లు అసెంబ్లీ వర్గాలు చెబుతున్నాయి. తాతా మధును బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనకు సభలో బీజేపీ, ఎంఐఎం సభ్యులు ఇప్పటికే మద్దతు పలికారు. అయితే, మంగళవారం సభకు హాజరు కానున్న బీఆర్ఎస్ సభ్యులు ఈ అంశంపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

బర్తరఫ్ తప్పదా.. శాసన మండలి సభ్యత్వం నుంచి తాతా మధును బర్తరఫ్ చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా ప్రతిపాదించిన నేపథ్యంలో ఈ మేరకు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ అధికారులు, న్యాయ నిపుణులతో సోమవారం శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. గతంలో ఇంత కంటే చిన్న కారణం చూపి కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలను కేసీఆర్ తొలగించారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నాయి.

ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

మినహా అన్ని చట్టసభలు చూశాను. జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని సభల్లో ప్రాతినిధ్యం వహించాను. కానీ, ఇంత జుగుప్సాకరమైన భాష ఏ సందర్భంలోనూ, ఎవరూ మాట్లాడలేదు. స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ ఎక్కడా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాట్లాడిన భాష ఎవరూ మాట్లాడిన దాఖలాలు లేవు. ఇలాంటి భాషను మాట్లాడే వారిని రాజకీయాలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలి. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే.. దానిని చేతకానితనం అనుకుంటున్నారని, అదిరించి, బెదిరించి వ్యవస్థలను లొంగ దీసుకుంటామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతోపాటు వారికి నాయకుడైన కేసీఆర్ కూడా ఇందుకు బాధ్యత వహించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సదరు ఎమ్మెల్సీతో తక్షణమే రాజీనామా చేయించాలని, కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ సభ్యుడు రాజీనామా చేయకపోతే.. మండలి చైర్‌పర్సన్ స్పందించి తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులతోపాటు బీఆర్ఎస్‌లో ఉన్న ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ముఖ్యమంత్రి అయినా, ప్రతిపక్ష నేత అయినా, శాసన సభ్యుడు అయినా... సభలో స్పీకర్‌కు అందరూ సమానమేనని, అది గుర్తెరిగి నడుచుకోవాలని హితవు పలికారు. స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్చ జరుగుతుంటే బీజేపీ సభ్యులు అడ్డుకోవటం వారి చీకటి మిత్రులను కాపాడుకు నేందుకేనని ముఖ్యమంత్రి ఆరోపించారు.

గోదావరి పుష్కరాలను
అద్భుతంగా నిర్వహిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ముందుగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయంలో ఉపముఖ్యమంత్రితో పాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించేందుకోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బాసర నుండి భద్రాచలం వరకు ఉన్న ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటుగా పుష్కరాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాలకు సంబంధించిన పనులను నిర్వహించడానికి బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో గోదావరి పరివాహక ప్రాంతాలలో గల ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి రూ. 200కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వివరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన:

ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ. 10 కోట్ల కేటాయించగా దాని పనులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 2.48 కోట్లతో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. 2027 గోదావరి పుష్కరాలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ధర్మపురి వద్ద గోదావరిలో పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ. 22. 16 కోట్లతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మపురి, కోటి లింగాలలో రూ. 58.55 కోట్లతో తొమ్మిది రోడ్ల నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

ధర్మపురికి రూ. 80కోట్లు మంజూరు..

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి నియోజకవర్గంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మరో 80 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. గోదావరి పుష్కరాలకు ఇప్పటికే ధర్మపురి నియోజకవర్గానికి రూ. 117 కోట్లు విడుదల గాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా మరొక రూ. 80కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనితో ధర్మపురి నియోజకవర్గానికి గోదావరి పుష్కరాల నిధులు రూ. 200 కోట్లకు చేరింది.

లక్ష్మీ నరసింహ స్వామి దయతో ముందుకు.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి నియోజకవర్గాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తున్నానని మంత్రి తెలిపారు.

గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి కదలికలు

మొదటి పేజీ తరువాయి...

విమానాల రాకపోకలకు అనువుగా ఉంటాయా? తదితర అంశాలను అధికారులు అంచనా వేశారు.

సాంకేతిక అంశాలపై అంచనా..

ప్రతిపాదిత ప్రాంతాల్లో విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌కు అనువైన పరిస్థితులు, భౌగోళిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు, రన్‌వే నిర్మాణానికి అవసరమైన సాంకేతిక అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సాంకేతిక నివేదికను రూపొందించనుంది. ఆ నివేదిక ఆధారంగా విమానాశ్రయానికి అనువైన ప్రాంతాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది.

దశాబ్దాల కలకు రెక్కలు

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులతో పాటు.. జిల్లాలోని పారిశ్రామిక, పర్యాటక, రవాణా రంగాల అభివృద్ధికి విమానాశ్రయం కీలకం కానుంది. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత ప్రజలకు అందని విమానయాన సదుపాయం ఇప్పుడు సాకారం అయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి.

నేడు. దుమ్ముగూడెం, పాల్వంచ మండలాల్లో పరిశీలన

కేంద్ర బృందం మంగళవారం దుమ్ముగూడెం, పాల్వంచ మండలాల్లో ప్రతిపాదిత స్థలాలను పరిశీలించనుంది. అన్ని ప్రాంతాల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన అనంతరం విమానాశ్రయానికి అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటుపై ఆశలు మరింత బలపడ్డాయి.

రాష్ట్రంలో 'సర్' గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

గత షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 16 వరకు అవకాశం ఉండగా.. ప్రస్తుతం సవరించిన షెడ్యూల్‌లో ఈ గడువును అక్టోబరు 7 వరకు పొడిగించారు. దీంతో ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలకు సంబంధించి మార్పులు, అభ్యంతరాలు ఉన్నవారికి మరింత సమయాన్ని వినియోగించుకునే అవకాశం లభించింది.

క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కార ప్రక్రియకు సంబంధించిన గడువును కూడా ఎన్నికల సంఘం పెంచింది. గత షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 15 వరకు ఉన్న ఈ గడువును.. సవరించిన షెడ్యూల్‌లో నవంబరు 5 వరకు పొడిగించారు. దీంతో 'సర్'లో వచ్చిన అభ్యంతరాలను సంబంధిత ఎన్నికల అధికారులు పరిశీలించి, అవసరమైన విచారణ అనంతరం నిర్ణయం తీసుకునేందుకు అదనపు సమయం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రక్రియలు పూర్తయిన అనంతరం నవంబరు 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు ఈసీ పేర్కొంది.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి
ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం అలాంటి విధానంపై ఎలాంటి చర్చ జరగడం లేదన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కార్మిక శాఖతో కలిసి ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి శాసనసభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో ఛార్జీల పెంపునకు సానుకూల నిర్ణయం

2012 తర్వాత ఆటో ఛార్జీలను పెంచలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రవాణా శాఖ అధికారులు, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని చెప్పారు. ఎంత మేర ఛార్జీలు పెంచాలనే అంశాన్ని కమిటీ నిర్ణయించి ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపును అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వ ప్రత్యేక యాప్

ఆటో డ్రైవర్లకు ఉపయోగపడేలా ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ రూపొందించే అంశంపై ఇప్పటికే ఐటీ శాఖ మంత్రికి లేఖ రాశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

పెండింగ్, తిరస్కరించిన పర్మిట్లకు పరిష్కారం

జీఓ ఎంఎస్ నం.263 కింద తిరస్కరించబడిన కేసులు, గడువు ముగిసిన పర్మిట్లకు సంబంధించిన ఆటో రిక్షా పర్మిట్ కోటాను విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అగ్రిగేటర్ పాలసీపై అధ్యయనానికి కమిటీ

అగ్రిగేటర్ల ద్వారా వైట్ ప్లేట్ వాహనాల వినియోగంపై ఆటో సంఘాలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన అగ్రిగేటర్ పాలసీలో ద్విచక్ర వాహనాలను ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనివల్ల నిరుద్యోగ సమస్యను కొంతవరకు తగ్గించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో అగ్రిగేటర్ పాలసీపై రవాణా శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఇతర జిల్లాల ఆటోలపై నిబంధనల అమలు

ఇతర జిల్లాలకు చెందిన ఆటోలు హైదరాబాద్ నగరంలో తిరగకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆటో సంఘాలు కోరాయి. దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ హామీ ఇచ్చింది. నిబంధనల అమలులో నగర ఆటో కార్మిక సంఘాలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి సూచించారు.

సారథి పోర్టల్‌లో ఆటో లైసెన్స్ సమస్యకు పరిష్కారం

సారథి పోర్టల్‌లో ఆటో రిక్షా డ్రైవింగ్ లైసెన్స్ కేటగిరీకి సంబంధించి స్పష్టత లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం ఎల్ఎంవీ (లైట్ మోటార్ వెహికల్) లైసెన్స్ ఉన్న వారికి ఆటో నడిపే విషయంలో ఉన్న నిబంధనలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో 18,766 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం ఆర్థిక సహాయం

హైదరాబాద్ నగరంలో డీజిల్, పెట్రోల్ ఆటోల స్థానంలో పర్యావరణహిత వాహనాలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆటోలను రెట్రోఫిట్మెంట్ చేసుకునేందుకు హైదరాబాద్ నగరంలోని సుమారు 18,700 ఆటోలకు ఒక్కో ఆటోకు రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమం కోసం వివిధ శాఖల సమన్వయంతో సుమారు రూ.200 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బీమా పాలసీ పై

ఆటో డ్రైవర్ల ప్రమాద, సహజ మరణ బీమా అంశంపై కార్మిక శాఖతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్లతో పాటు ఇతర వర్గాలకు కూడా భరోసా కల్పించేలా ప్రత్యేక బీమా పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించేలా ఇందిరమ్మ పాలనీ తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో ఆటో కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, అడిషనల్ కమిషనర్ రమేష్, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, వెంకట రమణ, కార్మిక శాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, వివిధ ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీతక్క కంటతడి

మొదటి పేజీ తరువాయి...

కాగా, అసెంబ్లీ ముగిసిన అనంతరం స్పీకర్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 'నాపై ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలకు నా సోదరిలాంటి మంత్రి సీతక్క భావోద్వేగంతో కన్నీరు పెట్టడం చూసి గుండె బరువెక్కింది. ఐదేళ్లుగా సీతక్క క్రమం తప్పకుండా రాఖీ కడుతున్నారు. అలాంటి సోదరి నన్ను అవమానించారంటూ కన్నీరు పెట్టడంతో దు:ఖం ఆగలేదు'. ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై త్వరలోనే శాసనసభలో ప్రత్యేకంగా ఓ తీర్మానం చేయనున్నట్లు స్పీకర్ తెలిపారు. ఆ తీర్మానాన్ని తదుపరిచర్యల నిమిత్తం శాసనమండలికి పంపుతామని స్పష్టం చేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించా రు. స్పీకర్ తల్లిని ధూషించడం పట్ల ఆ తల్లి ఆత్మ ఎంత క్షోభిస్తుందని ఆవేదన చెందారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి, ఉన్నత పదవిలో కూర్చోవడమే ఆ తల్లి చేసిన నేరమా? అని సీతక్క అసంతృప్తి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల బిడ్డలు అత్యున్నత పదవుల్లో కూర్చుంటే ఓర్వలేకపోతున్నారంటూ బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. ఎమ్మెల్సీ తాతా మధును వెంట నే సస్పెండ్ చేయాలని, సభ్యత్వాన్ని సైతం రద్దు చేయాలని కోరారు. మధుతో పాటు మరో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని సీతక్క ఆరోపించారు. ఈ ఇద్దరిపై అట్రాసిటీ కేసు పెట్టాలని అన్నారు. ఈ ఘటనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంట నే క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు మొదటి నుంచి దళితులు, గిరిజనులంటే గిట్టదని, దొర అహంకారం ప్రదర్శిస్తున్నారని సీతక్క మండిపడ్డారు.

మంత్రుల సంఘీభావం..

మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, కొండరు ఎమ్మెల్యేలు స్పీకర్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రతిపక్ష నేత వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడు తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న స్పీకర్‌ను పట్టుకుని వ్యక్తిగతంగా ధూషించడం సహించరానిదని అన్నారు. ఇది కేవలం స్పీకర్ వ్యక్తిగత ప్రతిష్టపై దాడి కాదని, సమగ్ర రాజ్యాంగ వ్యవస్థను, దళిత నాయకత్వాన్ని తీవ్రంగా అవమానించడమేనని విమర్శించారు. సభా సంప్రదాయాలను, నియమ నిబంధనలను కించపరిచే విధంగా ప్రవర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై సభా వేదికగా, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సభ్య సమాజం తలదించుకునేలా..

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును సస్పెండ్ చేయాలని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ కోరారు. సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, శాసన వ్యవస్థ గౌరవానికి విరుద్ధమన్నారు. శాసనసభ స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనదని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై కులపరమైన లేదా అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు.

బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి, శాసన మండలి నిబంధనల ప్రకారం తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత అవమానాలు, కుల వివక్షకు తావులేదన్నారు. ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఘటనపై స్పందించి, ఎమ్మెల్సీ వ్యాఖ్యలను ఖండించడంతో పాటు దళిత సమాజానికి, స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

వెల్గటూర్, సెప్టెంబర్ 7, ప్రజాకలం, ప్రతినిధి :

–వెల్గటూర్ మండలంలోని పాసిగామ గ్రామంలో ప్రమాద వశాత్తు విద్యుదాఘాతానికి గురై అదే గ్రామానికి చెందిన బరుపటి మహేష్ కు సంబందించిన "గేదె " మృతి చెందింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి వెల్గటూర్ మండలంలోని పాసిగామ గ్రామానికి చెందిన బరుపటి మహేష్ ఎప్పటిలాగే తన గేదెను మేతకోసం బయటికి వదిలాడు. కాగా మేతకోసం వెళ్లిన గేదె ప్రమాద వశాత్తు గ్రామంలో గల ఓ ప్రదేశంలో విధ్యుత్ వైర్లకు తగిలి అక్కడి, కక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేద విలువ రూ.80 వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బరుపటి మహేష్ కోరుకుంటున్నాడు.

కొడుకులు పట్టించుకోవడం లేదంటూ
వృద్ధురాలి ప్రజావాణిలో ఫిర్యాదు

మెట్‌పల్లి ప్రతినిధి ఆగస్టు 7(ప్రజా కలం): కొడుకులు తనను పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరపేటకు చెందిన చౌటుపల్లి సత్తమ్మ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సత్తమ్మ భర్త మూడేళ్ల క్రితం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరు కుమారులు వివాహం అనంతరం వేర్వేరుగా నివసిస్తున్నారు. వారసత్వంగా వచ్చిన ఆరు ఎకరాల భూమిని ఇద్దరు కుమారులకు చెరో మూడు ఎకరాల చొప్పున ఇచ్చినట్లు సత్తమ్మ తెలిపారు. తన పేరుపై ఉన్న మరో రెండు ఎకరాల 15 కుంటల భూమిని కూడా కుమారులు తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆమె వాపోయారు. భూమిని తమ పేర్లపైకి మార్చే సమయంలో తనకు చెరో రూ.లక్ష చొప్పున డిపాజిట్ చేస్తామని, ప్రతినెలా నిత్యావసర సరుకులు అందిస్తామని కుమారులు హామీ ఇచ్చారని సత్తమ్మ పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు డబ్బులు డిపాజిట్ చేయడంతో పాటు నిత్యావసర సరుకులు కూడా అందించలేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఒంటరిగా జీవిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇటీవల కుమారులను ప్రశ్నించగా తనపై దాడి చేసి కొట్టారని సత్తమ్మ ఆరోపించారు. దీంతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తన పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తనను ఆదుకోవడంతో పాటు కుమారులు తన పోషణ బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అధికారులను ఆమె వేడుకున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
– 62 ఫిర్యాదులు, వినతులు స్వీకరించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం): ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ చేపట్టి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 62 ఫిర్యాదులు, వినతులు అందాయని అధికారులు తెలిపారు.ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.

నేత్రదాన పక్షోత్సవాల్లో కంటి పరీక్షలు

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం) జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న కంటి పరీక్షల శిబిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, డీఆర్వో కె.వై. ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేసే
వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
మెట్‌పల్లి ప్రజావాణిలో దళిత సంఘాల నాయకుల వినతి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం)

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అడ్డుపెట్టుకొని అధికారులను, ప్రజాప్రతినిధులను, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ స్వప్రయోజనాలకు వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మెట్‌పల్లి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అణగారిన వర్గాల రక్షణ కోసం ఉద్దేశించబడిందని, అయితే కొందరు వ్యక్తులు దానిని అడ్డదారుల్లో ఉపయోగించుకోవడం సరికాదన్నారు. చట్టాన్ని అడ్డుపెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల ప్రజలను బెదిరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాలను దుర్వినియోగం చేయడం వల్ల ప్రజల్లో చట్టవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇలాంటి చర్యల వల్ల నిజంగా అణచివేతకు గురవుతున్న దళితులకు, మొత్తం దళిత సమాజానికి గౌరవభంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సోమిడి మహేందర్, బర్ల సూరి, సోమిడి నరేశ్, బర్ల అర్జున్, సోమిడి శివ, దాసరి నవీన్, సోమిడి శ్యామ్, తాండ్ర అరవింద్, సూరిగిరాల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్ లో బిఆర్ఎస్ నాయకుల ధర్నా,రాస్తారోకో

వెల్గటూర్, సెప్టెంబర్ 7, ప్రజాకలం, ప్రతినిధి :

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి వెల్లనీయకుండా పోలీసులు అక్రమంగా అడ్డుకొని, అరెస్ట్ లు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తు వెల్గటూర్ లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం రాష్ట్ర రహదారి పై ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ప్రజా సమస్యల పై ప్రశ్నించేందుకు వెళ్లిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా అడ్డుకోవడం మీ దుర్మార్గపు పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు మా నిరసనలను ఆపమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, నాయకులు పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం, ధ్యావనపెల్లి సుధాకర్, గండ్ర నర్సింగరావు, కుమ్మరి వెంకటేష్, రంగు తిరుపతి గౌడ్, కొప్పుల సురేష్, బందెల నర్సయ్య, మెరుగు అశోక్, అనుమాల తిరుపతి, ధ్యావనపెల్లి ఎల్లయ్య, రామిళ్ళ సనీల్, చొప్పదండి సంతోష్, బత్తిని భరత్, ఎర్ర గోకుల శశికుమార్, ఖ్యాతం దేవదాస్, ఎర్రోళ్ల మహేష్, ఒల్లాల విజయలక్ష్మి, కుశనపల్లి రాజమణి, కాలువ శిరీష, తరాల తిరుపతి, ఖ్యాతం ఆశీర్వాదం, అల్లం శంకరయ్య, అల్లం మహేష్, గాలిపెల్లి మహేష్, బాలసాని సత్యం, షేక్ దస్తగిరి, బాలసాని రవి, కొత్త హరీష్, కుంటాల రాజు, గాజుల లచ్చయ్య, రంగు భూమయ్య, కుశనపల్లి రవి, తరాల శేఖర్, సంఘ శ్రీధర్,కుశనపల్లి రాజేష్, పూదరి రాజేందర్, సంకోజు తిరుమల్, సిలివేరి తిరుపతి, ఐత సుమన్, కొదురుపాక అనిల్, మోకెన పెల్లి సాగర్, బిడారి శ్రీనివాస్, ఎండి అనీఫ్, ఎట్టెం తిరుపతి, బత్తిని నర్సయ్య, సలాది ప్రవీణ్ గాజుల బానేష్, గాజుల రాకేష్, మిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణిలో వెల్గటూర్ బిఆర్ఎస్ నాయకుల వినతి

వెల్గటూర్, సెప్టెంబర్ 7, ప్రజాకలం, ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, మాటను నిలబెట్టు కోవాలని కోరుతూ బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకున్నారని అన్నారు. 1000 రోజులు గడుస్తున్న ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. వెంటనే హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, నాయకులు పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం, ధ్యావనపెల్లి సుధాకర్, గండ్ర నర్సింగరావు, కుమ్మరి వెంకటేష్, రంగు తిరుపతి గౌడ్, కొప్పుల సురేష్, బందెల నర్సయ్య, మెరుగు అశోక్, అనుమాల తిరుపతి, ధ్యావనపెల్లి ఎల్లయ్య, రామిళ్ళ సనీల్, చొప్పదండి సంతోష్, బత్తిని భరత్, ఎర్ర గోకుల శశికుమార్, ఖ్యాతం దేవదాస్, ఎర్రోళ్ల మహేష్, ఒల్లాల విజయలక్ష్మి, కుశనపల్లి రాజమణి, కాలువ శిరీష, తరాల తిరుపతి, ఖ్యాతం ఆశీర్వాదం, అల్లం శంకరయ్య, అల్లం మహేష్, గాలిపెల్లి మహేష్, బాలసాని సత్యం, షేక్ దస్తగిరి, బాలసాని రవి, కొత్త హరీష్, కుంటాల రాజు, గాజుల లచ్చయ్య, రంగు భూమయ్య, కుశనపల్లి రవి, తరాల శేఖర్, సంఘ శ్రీధర్, కుశనపల్లి రాజేష్, పూదరి రాజేందర్, సంకోజు తిరుమల్, సిలివేరి తిరుపతి, ఐత సుమన్, కొదురుపాక అనిల్, మోకెన పెల్లి సాగర్, బిడారి శ్రీనివాస్, ఎండి అనీఫ్, ఎట్టెం తిరుపతి, బత్తిని నర్సయ్య, సలాది ప్రవీణ్ గాజుల బానేష్, గాజుల రాకేష్, మిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డుపైనే బోర్లు.. ఇదేం ఘనకార్యం!
- అధికారుల తీరుతో గ్రామం లో విమర్శలు

మల్లాపూర్, సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి)

సీసీ రోడ్డు వేయించింది ప్రజలు నడవడానికి, వాహనాలు తిరగడానికి అనుకుంటే పొరపాటే.! ముత్యంపేటలో మాత్రం ఏకంగా సీసీ రోడ్ల కు మధ్యలోనే బోర్లు వేయించి కొత్త తరహా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఒకటి కాదు ఏకంగా రెండు బోర్లు సీసీ రోడ్డు నడిమధ్యలోనే ఏర్పాటు చేయడం ఇప్పుడు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా బోర్లు ఏర్పాటు చేయడానికి గ్రామంలో స్థలం కొరవడిందా? లేక రోడ్డే అందరికీ అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశంగా కనిపించిందా? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మించిన తర్వాత బోర్లు వేయడం, వాటిని భవిష్యత్తులో అండర్‌గ్రౌండ్ చేస్తామని చెప్పి ప్రస్తుతం రోడ్డుపైనే వదిలేయడం ప్రజలకు ఇబ్బందులు కొనితెచ్చినట్టుగా మారింది.సీసీ రోడ్డు నడిమధ్యలో బోర్లు ఉండటంతో వాహనదారులు అటూ ఇటూ తప్పించుకుని వెళ్లాల్సి వస్తోంది.రాత్రి వేళల్లో బోర్లు కనిపించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, ముందుచూపు లేకుండా రోడ్డు వేసిన తర్వాత మళ్లీ అదే రోడ్డుపై బోర్లు వేయించడం ఏమిటని గ్రామస్తులు మండిపడుతున్నారు. బోర్లను అండర్‌గ్రౌండ్ చేస్తామని చెప్పి రోడ్డుపై వదిలేయడం ఏ తరహా ప్రణాళికో అర్థం కావడం లేదని అంటున్నారు. ఉన్నత అధికారులు స్పందించి రోడ్డుకు మధ్యలో ఉన్న బోర్లను సురక్షితంగా అండర్‌గ్రౌండ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా కలం): కోరుట్ల పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి క్రీడలు సోమవారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత–గంగాధర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, మండల కన్వీనర్ బి. శ్రీనివాస్, ట్రాస్మా అధ్యక్షుడు భారీ, స్థానిక కౌన్సిలర్ వాసిం, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం): మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు. కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు లంక శ్రీకాంత్, ఎర్ర మణిదీప్, తాండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయాలి
మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తనను ఖండిస్తూ బీఆర్ఎస్ ధర్నా

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించిన తీరును బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని, ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, ఆకుల ప్రవీణ్, పురుషోత్తం, జియా, విష్ణు, రాజా గౌడ్, తిరుపతిరెడ్డి, కొండ్లేపు శ్యామ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్, ప్రణయ్, హరీశ్, సత్యం, హనుమాన్లు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ – గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామపంచాయతీ కి బాడీ ఫ్రీజర్ అందజేత..

మల్లాపూర్ సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి)

తండ్రి సారంగం జ్ఞాపకార్థం ఆయన కుమారులు నిమిషకవి రాజేష్, రవి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. తండ్రి మరణం అనంతరం గ్రామానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో పెద్ద కుమారుడు నిమిషకవి రాజేష్, చిన్న కుమారుడు రవి కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. పది రూపాయలు ఖర్చు చేయాలన్నా ఆలోచించే ప్రస్తుత రోజుల్లో తండ్రి జ్ఞాపకార్థం సొంత ఖర్చుతో గ్రామ ప్రజల కోసం బాడీ ఫ్రీజర్ అందించడం అభినందనీయమని వలువురు కొనియాడారు. సారంగం జ్ఞాపకార్థం ఆయన కుమారులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో తాను తీసుకున్న చిన్న పాలసీ ద్వారా రూ.10 లక్షల ప్రయోజనం లభించిందన్నారు. అందులో భాగంగా తన తండ్రి సారంగం జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి చిన్న కానుకగా బాడీ ఫ్రీజర్‌ను అందించినట్లు తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా రాత్రి సమయంలో ఎవరైనా మృతిచెందినప్పుడు అవసరమైన వారు ఈ బాడీ ఫ్రీజర్‌ను వినియోగించుకోవచ్చని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్, నిర్మల్ డివిజన్ డీఎం రవి, మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్, కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మనోహర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ జగన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
మంగళవారం, సెప్టెంబర్ 8, 2026

ధరల మంటలో కరిగిపోతున్న ఆదాయం

నెల మొదట్లో జీతం వస్తుంది.. నెలాఖరుకు ఖాతా ఖాళీ అవుతుంది. జీతం పెరిగిన ఆనందం కంటే ఖర్చులు పెరుగుతున్న ఆందోళనే ఎక్కువవుతోంది. కూరగాయల మార్కెట్‌కు వెళ్లినా, కిరాణా దుకాణంలో అడుగు పెట్టినా ధరల భారం స్పష్టంగా కనిపిస్తోంది. పప్పులు, నూనెలు, పాలు, కూరగాయలు, పండ్లు వంటి నిత్యావసరాల ధరలు కుటుంబ బడ్జెట్‌ను క్రమంగా కుదిస్తున్నాయి. ఒకప్పుడు సులభంగా నిర్వహించిన నెలవారీ ఖర్చులు ఇప్పుడు ముందస్తు ప్రణాళికను కోరుతున్నాయి. ద్రవ్యోల్బణం అంటే ధరల పెరుగుదల వేగాన్ని కొలిచే సూచిక. 2026 జూలైలో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 4.45 శాతంగా నమోదైంది. జూన్‌లో అది 4.38 శాతం. గ్రామీణ ప్రాంతాల్లో 4.84 శాతం, పట్టణ ప్రాంతాల్లో 3.96 శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం మాత్రం 5.52 శాతంగా నమోదైంది. కుటుంబాల రోజువారీ వ్యయంలో ఆహారానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఈ పెరుగుదల నేరుగా వంటింటి బడ్జెట్‌పై ప్రభావం చూపుతుంది. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తించాలి. 4.45 శాతం ద్రవ్యోల్బణం అంటే అన్ని వస్తువుల ధరలు 4.45 శాతం మాత్రమే పెరిగాయని కాదు. గత ఏడాదితో పోలిస్తే సాధారణ ధరల స్థాయి ఎంత పెరిగిందో అది సూచిస్తుంది. గతంలో పెరిగిన ధరలు తిరిగి పాత స్థాయికి రాకపోతే, ద్రవ్యోల్బణం తగ్గినా వస్తువులు చౌక కావు. అందుకే గణాంకాల్లో ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉన్నట్లు కనిపించినా, కుటుంబ బడ్జెట్‌పై ఒత్తిడి కొనసాగవచ్చు. కూరగాయల ధరల్లో ఈ ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, పంట దిగుబడులు, రవాణా వ్యయం, నిల్వ సదుపాయాలు, సరఫరాలో అంతరాయాలు వంటి అనేక అంశాలు ధరలను ప్రభావితం చేస్తాయి. ఉత్పత్తి తగ్గినప్పుడు ధరలు పెరుగుతాయి; అధిక ఉత్పత్తి వచ్చినప్పుడు రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవచ్చు. అందువల్ల రైతుకు సరైన ధర.. వినియోగదారుడికి సరసమైన ధర లభించే సమతుల్య వ్యవస్థ అత్యవసరం. అయితే జీవన వ్యయాన్ని పెంచుతున్న మరో ముఖ్యమైన అంశం ఆదాయం అదే వేగంతో పెరగకపోవడం. జీతం పెంపు సాధారణంగా నిర్ణీత కాల వ్యవధిలో వస్తుంది. కానీ ఆహారం, విద్య, వైద్యం, ఇల్లు, రవాణా, పిల్లల చదువు వంటి ఖర్చులు నిరంతరం ఎదురవుతాయి. ఫలితంగా ఆదాయంలో పెరుగుదల ఉన్నప్పటికీ, చేతిలో మిగిలే వాస్తవ ఆదాయం తగ్గుతున్న అనుభూతి కుటుంబాలకు కలుగుతోంది. ఈ ప్రభావం పేదలు, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతిపై మరింత ఎక్కువ. అధిక ఆదాయం ఉన్న కుటుంబాలు ధరల పెరుగుదలను కొంతవరకు తట్టుకోగలవు. కానీ తక్కువ ఆదాయం ఉన్న కుటుంబం కూరగాయల పరిమాణాన్ని తగ్గించుకోవాల్సి రావచ్చు. మధ్యతరగతి కుటుంబం మాత్రం పిల్లల విద్య, వైద్యం, గృహ రుణం, బీమా, భవిష్యత్ పొదుపు వంటి ఖర్చులను సులభంగా తగ్గించుకోలేక, చివరకు పొదుపుపైనే కోత విధించుకోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ చర్యలు మరింత ముందస్తు, సమన్వయపూర్వకంగా ఉండాలి. కూరగాయలు, పప్పులు, వంటనూనెలు వంటి కీలక వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అసాధారణ పెరుగుదల కనిపించినప్పుడు బఫర్ నిల్వలను మార్కెట్లోకి విడుదల చేయడం, అవసరమైనప్పుడు దిగుమతి విధానాల్లో తగిన మార్పులు చేయడం ఉపయోగకరం. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతలను నిరోధించడంతో పాటు రైతు బజార్లు, ప్రత్యక్ష విక్రయ వ్యవస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలి. పంట అనంతర నష్టాలను తగ్గించేందుకు శీతల గిడ్డంగులు, శాస్త్రీయ నిల్వ కేంద్రాలు, స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లు, వేగవంతమైన రవాణా వ్యవస్థలను విస్తరించాలి. ఉత్పత్తి అధికంగా ఉన్నప్పుడు నిల్వ చేసి, కొరత ఏర్పడినప్పుడు మార్కెట్లోకి సరఫరా చేసే వ్యవస్థ ధరల హెచ్చుతగ్గులను తగ్గించగలదు. అదే సమయంలో కుటుంబాల ఆర్థిక భద్రత కోసం వేతనాలు, పెన్షన్లు, సామాజిక భద్రతా ప్రయోజనాలు జీవన వ్యయంతో అనుసంధానమయ్యే విధానాలపై కూడా విస్తృతంగా ఆలోచించాలి. ఉద్యోగులు కూడా అత్యవసర నిధి, ఆరోగ్య బీమా, దీర్ఘకాలిక పొదుపు వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆర్థిక వృద్ధి సంఖ్యల్లో కనిపించడం అవసరమే.. కానీ దాని ప్రయోజనం ప్రతి కుటుంబం వంటింటి బడ్జెట్‌లోనూ కనిపించాలి. ద్రవ్యోల్బణం కేవలం ఆర్థిక గణాంకం కాదు.. అది ప్రతి కుటుంబం జీవన ప్రమాణాన్ని తాకే వాస్తవం. ధరల వేగానికి ఆదాయ వేగం అందినప్పుడే అభివృద్ధి నిజమైన ఆర్థిక భరోసాగా మారుతుంది.

- హెచ్. ప్రతాప్

ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ప్రభుత్వం చర్యలు

- బిజెపి మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్

వెల్గటూర్, సెప్టెంబర్ 7, ప్రజాకలం, ప్రతినిధి :

పజాస్వామ్య విలువలకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ నాయకులను పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించి ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్ అన్నారు. సోమవారం ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటన సందర్భంగా బీజేపీ నాయకులను అర్ధరాత్రి సమయంలో పోలీసులు అరెస్టు చేసి, వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఉదయం వరకు నిర్బంధించడం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజల సమస్యలపై గొంతెత్తడం ప్రతిపక్షాల బాధ్యత అని అన్నారు. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచి వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే అది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరని అటువంటి చర్యలను మానుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను అడ్డుకుంటారనె ఉద్దేశంతో, అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో హైదరాబాద్ లో జరిగిన ఓ శుభ కార్యక్రమానికి వెళ్ళి, తిరిగి వస్తుండగా బిజెపి పట్టణ మరియు మండల అధ్యక్షులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, బీజేవైఎం నాయకులు మండలోజీ సూరజ్, కాసరపు వెంకటేష్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్ లను అరెస్టు చేసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ కి తరలించారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రతిపక్ష నాయకుల హక్కులను కాలరాస్తుంది అని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే నిర్బంధాలు ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రజాపాలన అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో బీజేపీ గొంతును అణచలేరని,నిర్బంధాలతో ప్రజల సమస్యలను దాచలేరని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు మా హక్కని ఆ హక్కు కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని హెచ్చరించారు.

ఐదు నెలల్లోనే రూ.9.51 లక్షల బీమా పరిహారం

మల్లాపూర్, సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి):

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న ఐదు నెలల్లోనే పాలసీదారుడు మృతి చెందగా, సంస్థ నిబంధనల ప్రకారం నామినీకి రూ.9.51 లక్షల బీమా పరిహారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన నిమిషకవి సారంగం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకుని ఒకే ప్రీమియం చెల్లించారు. అనంతరం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో పాలసీ నిబంధనల మేరకు రూ.9,51,000 బీమా మొత్తానికి సంబంధించిన చెక్కును నామినీ నిమిషకవి రాజేష్‌కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్ అందజేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీమా పాలసీ కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని సంస్థ

ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్ డివిజన్ డీఎం రవి, మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు రాజేష్, గణేష్, సేల్స్ మేనేజర్లు సాయందర్, కృష్ణ, కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మనోహర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ జగన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఘనంగా ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభలు

- జగిత్యాల జిల్లా లో ఏఐ టియుసి నీ బలోపేతం చేస్తాం జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎశమేని గణేష్

జగిత్యాల్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లా నుంచి భారీగా తరలివచ్చిన కార్మికులు, ప్రజాసంఘాల నాయ కులు కరీంనగర్ పట్టణంలో జరుగుతున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభల్లో జగిత్యాల జిల్లా నుంచి కార్మికులు, ప్రజాసం ఘాల నాయకులు, వివిధ రంగాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు. ఏఐటీ యూసీ జగిత్యాల జిల్లా అ ధ్యక్షుడు ఎశమేని గణేష్,ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం ఆధ్వర్యంలో జిల్లా నుం చి భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మికులు,మున్సి పల్ కార్మికులు,హమాలీ లు,అంగన్వాడీ సిబ్బంది,మిడ్‌డే మీల్స్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు,నేషనల్ హెల్త్ స్కీంసిబ్బంది, ఆశా వర్కర్లు,సివిల్ సప్లయ్,తదితర రంగాలకు చెందిన కార్మిక సంఘాల అ ధ్యక్ష, కార్యదర్శులు, ప్రతి నిధులు పెద్ద సంఖ్యలో మ హాసభలకు తరలివచ్చారు. కార్మికుల హక్కుల పరి రక్షణ, కనీస వేతనాల అమలు,ఉద్యోగ భద్రత, సామా జిక భద్రత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, కాంట్రాక్ట్ కార్మికుల సమ స్యల పరిష్కారం వంటి అం శాలపై మహాసభల్లో విస్తృ తంగా చర్చలు జరుగుతు న్నాయి. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ దేశం లోనే అత్యంత పురాతన కార్మిక సంఘాల సమాఖ్యల్లో ఒకటి. కార్మికుల హక్కులు,మెరుగైన వేతనాలు,పని ప్ర దేశాల్లో భద్రత, కార్మిక సంక్షే మకోసం ఏఐటీయూసీ ద శాబ్దాలుగా పోరాటాలు ని ర్వహిస్తోంది. వివిధ ప్రభు త్వ, ప్రైవేటు, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మి కులను సంఘటితం చేస్తూ వారి సమస్యలపై ఉద్యమా లు కొనసాగిస్తోంది. ఈసం దర్భంగా జగిత్యాల జిల్లా నాయకులు మాట్లాడుతూ, కార్మిక వర్గ సమస్యలపై ఐ క్య పోరాటాలను మరింత బలోపేతం చేయడానికి రా ష్ట్ర మహాసభలు దిశానిర్దే శం చేస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రంగాల కా ర్మికులను సంఘటితం చేసి, వారి హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో మరిన్ని పోరా టాలు నిర్వహిస్తామని తెలి పారు ఈ కార్యక్రమంలో ఏ ఐటియుసి బీడీ కార్మిక సం ఘం గౌరవాధ్యక్షుడు ఎండి మౌలానా, ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షుడు సుతారి రాములు, కోశాధికారీ ఏం. సాయిశ్వరి,మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ ఎం.డి ఉస్మాన్, హమాలి సంఘం జనరల్ సెక్రెటరీ, ఇరుగురాల భూమేశ్వర్, అంగన్వాడి జిల్లా సెక్రెటరీ కొక్కుల శాంత,యెన్నం రాదా,మిడ్ డే మిల్స్, నాయకురాలు సరస్వతి, రజాక్ బీడీ కార్మిక సంఘం నా యకులుఅందే వంశీ తది తరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను వెంటనే అమలు చేయాలి

ఎండపల్లి, సెప్టెంబర్ 07 : (ప్రజా కలం ప్రతినిధి) కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలన పై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ 420 హామీలను వెంటనే అమలు చేయాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం రోజున ఎంపీడీ వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్ లు, 6 గ్యారెంటీల పేరుతో నమ్మించి అధికారం లోకి వచ్చింది. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరు స్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన ఇప్పటి దాకా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు కాలేదు. అందువల్ల మా కుటుంబంలోని అర్హులకు కింది ప్రయోజనాలు అందించాలి. 1) ఆడబిడ్డలకి మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీ అందించాలి. ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలి. 2) రైతన్నలందరికీ ప్రతి పంటకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ 3) రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12,000 సహాయం. 4) ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

ఇవ్వాలి 5) అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉ ద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు చెయ్యాలి. విద్యార్థులకు విద్యా భరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు 6) వృద్ధులు, వితంతు వులు, దివ్యాంగులకు, బీడీ కార్మికులకు పెంచిన 4 వేల పింఛన్. ఆటో అన్నలకి ఏడాదికి 12,000 రూపా యలు అందించాలి. 7) బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వంటి వర్గాలకు ఇచ్చిన అన్ని డిక్లరేషన్ల హామీలను అమలు చేయాలి. 8) మా గ్రామం/పట్టణం లో పారిశుద్ధ్య నిర్వహణ ఆగిపోయి మురికి కంపులో మునిగిపోయాయి. వెంటనే పారిశు ధ్య నిర్వహణ చేపట్టాలి. ప్రభుత్వ హామీలను అడిగితే అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

విధుల్లో అంకితభావంతో పనిచేయాలి

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

పదోన్నతి పొందిన నలుగురు ఏఎస్ఐలకు ఎస్పీ శుభాకాంక్షలు

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7(ప్రజాకలం) జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన మల్లారెడ్డి, మునియ్య, ఎం.డి. నసీర్ ఖాన్, మహమ్మద్ ఇలియాస్ అహ్మద్‌లు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ పదోన్నతి పొందిన నలుగురు పోలీస్ సిబ్బందికి ఏఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాలను అలంకరించి, పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, అదే సమయంలో బాధ్యతలు కూడా మరింత పెరగడానికి సూచిక అని అన్నారు. పెరిగిన బాధ్యతలను క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖపై ప్రజల్లోవిశ్వాసం,గౌరవం మరింత పెరిగేలా బాధ్యతాయుతంగా విధులునిర్వహించాలని ఆయన సూచించారు.

కోటేశ్వరస్వామి ఆలయం జీర్ణోద్ధరణ..

పునర్నిర్మానానికి మంత్రి అడ్లూరి భూమి పూజ

వెల్గటూర్, సెప్టెంబర్ 7, ప్రజాకలం, ప్రతినిధి :

జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కోటిలింగాల లోని శ్రీ కోటేశ్వరస్వామి ఆలయం జీర్ణోద్ధరణకు వేదపండితులు శాస్త్రోక్తంగా సోమవారం తెల్లవారు జామున పూజలు నిర్వహించగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పునర్నిర్మానానికి భూమి పూజ చేశారు. ఈ మేరకు అది, సోమవారాలు శైవ, ఆగమ సాంప్రదాయ పద్ధతిలో స్వామివార్లకు కలశ అవరోహణం హోమము, బలిహరణ పూజలు నిర్వహించి బాలాలయంలో స్వామీ వారిని కలశ ప్రతిష్టాపన చేశారు. 2027 లో జరుగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 4.5 కోట్లతో కోటేశ్వర స్వామి ఆలయం జీర్ణోదరణ కార్యక్రమం (ఆలయ పునః నిర్మాణము) రాజగోపుర నిర్మాణము చేయుటకు మంత్రి పనులను ప్రారంభించారు. స్వామివారి దర్శనం కోసం బాలాలయం ఏర్పాటు చేసినట్లు అర్చకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఏవో కాంతా రెడ్డి స్వామివారి శేష వస్త్రం తో సత్కరించి ప్రసాదం చిత్రపటం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ మండల అధికారులు, సర్పంచ్ లు మరియు ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో ట్రాయ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) తెలంగాణ రాష్ట్రం యందు ట్రాయ్ సంస్థ నుండి విద్యార్థినీ విద్యార్థులకు కన్స్యూమర్ సంస్థ గురించి మరియు సైబర్ నేరాల గురించి ఆర్ ప్రభాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆవునూరి అంజయ్య మాట్లాడుతూ నేటి తరుణంలో సమాజం సైబర్ నేరాల పైన కొంత అవగాహన కలిగి ఉండాలని కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సెల్ఫోన్ వినియోగం, నెట్వర్క్ సమస్యలు, రాంగ్ కాల్స్ జంపుడు కాల్స్, పై వస్తున్నటువంటి సమస్యలు నివారణ చర్యలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమయ్య,బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి జిటి ఓ సున్నం కుమార్ ,జియో ఆఫీస్ సిబ్బంది వంశీ కృష్ణ ,అవినాష్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ట్రాయ్ పై, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు..

ప్రజావాణి కార్యక్రమంలో ఐదు ఫిర్యాదులు

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ఈ రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం, ఇబ్రహీంపట్నం నందు నిర్వహించబడింది. ప్రజల నుండి 5 వరకు వినతులులను స్వీకరించడం జరిగింది. ఇట్టి వినతులు రెవెన్యూ డిపార్ట్మెంట్ కి 2, డి ఆర్ డి ఓ -2, పంచాయతీ రాజ్ డిపార్టమంట్ 1 చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత శాఖలకు పంపడం జరిగింది. వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సిహెచ్ గణేష్ అదేశించారు.. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో గల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏబీసీ సెంటర్ తరలించి పార్కు ఏర్పాటు చేయాలి

– ప్రజావాణిలో ఆర్డీవోకు 7వ వార్డు సభ్యుల వినతి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం)

పట్టణంలోని 7వ వార్డు హనుమాన్‌నగర్‌లో కొనసాగుతున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్‌ను తొలగించి, ఆ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులందరూ కలిసి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. వార్డు సభ్యుల కోరిక మేరకు డీఆర్‌సీ, ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను అక్కడి నుంచి తరలించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏబీసీ సెంటర్ ఉన్న ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేస్తే పిల్లలు, వృద్ధులు, స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోరారు.

హైదరాబాద్ సభకు ఉద్యోగుల సన్నాహాలు

మల్లాపూర్, సెప్టెంబర్ 7 (ప్రజా కలం ప్రతినిధి):

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సభకు మల్లాపూర్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలివెళ్లాలని ఉద్యోగ సంఘాల నాయకులుపిలుపునిచ్చారు. ఈ మేరకు మల్లాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో సభకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో తుంగూరి సురేష్, బి. వంశీధర్ రెడ్డి, అంబాటి భూమేశ్వర్, జంగ గంగాధర్, కుంబాల శ్రీనివాస్, బందరికంటి శ్రీనివాస్, లావుద్యా రాజయ్య, మంగ నలిన్ కుమార్, దారవేని జీవన్, బబ్బూరి రాజేందర్, బింగి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి:సెప్టెంబర్ 07:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి) క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్న ఆశా వర్కర్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వారు హాజరై పూర్తి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, అల్ప పారితోషికంతో నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్లపై టార్గెట్లు,అదనపు పనిభారం మోపడం సరికాదన్నారు.ఆశా వర్కర్లను బీఎల్ ఓ నుంచి తొలగించాలని,నెలకు రూ. 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించడంతో పాటు ఉచిత హెల్త్ కార్డులు జారీ చేయాలని,ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.దాసరి మమతారెడ్డి మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ప్రభుత్వం స్పందించే వరకు ఆశా వర్కర్ల పోరాటానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

గొల్లపల్లి సెప్టెంబర్ 07 ప్రజా కలం గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుబాఫూలే గురుకుల పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'మూఢనమ్మకాల నిర్మూలన పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి భారత నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ.. సమాజంలో చేతబడులు వంటి మూఢనమ్మకాల వెనుక ఉన్న శాస్త్రీయ వాస్తవాలను, వాటి డొల్లతనాన్ని విద్యార్థులకు ప్రయోగ పూర్వకంగా వివరించారు. దేన్నీ గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

పచ్చివేపాకులపై నీళ్లతో మంటలు సృష్టించడం, విద్యార్థుల చేతులపై కిరోసీన్ తో మంటలు లేపడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు తీయడం, కాళీ పేపర్లతో డబ్బులు తీయడం లాంటివ్ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు చూపించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో మంచి చెడులను విచక్షణతో గ్రహించడమే నిజమైన విద్య అన్నారు. అజ్ఞానం, భయమే మూఢనమ్మకాలకు మూలమని, రోగం వస్తే వైద్యులనే ఆశ్రయించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఇళ్లలో, గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఉప్పులేటి నరేష్ ను, పాఠశాల ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ అధ్యక్షులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత, నాయకులు బంగడపు తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ తాతా మధు వివాదాస్పద వ్యాఖ్యలు

– భగ్గుమన్న పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు

– నియోజకవర్గవ్యాప్తంగా కేసీఆర్..కేటీఆర్ దిష్టిబొమ్మల దగ్ధం

పెద్దపల్లి:సెప్టెంబర్ 07;(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు పిలుపుమేరకు సోమవారం నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు చేపట్టారు.పెద్దపల్లి, సుల్తానాబాద్‌తో పాటు అన్ని మండల, పట్టణ కేంద్రాల్లోని ప్రధాన రహదారులపై కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున బైఠాయించి,బీఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ తోపాటు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఒక దళిత స్పీకర్‌ను ఉద్దేశించి తీవ్రమైన అసభ్య పదజాలం ఉపయోగించడం బీఆర్ఎస్ నేతల దురహంకారానికి పరాకాష్ట అని,నిండు సభలో స్పీకర్ కంటతడి పెట్టడం తెలంగాణ సమాజానికే తీవ్ర బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా

సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే కేసీఆర్ దిశా నిర్దేశంతో బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి అడ్డమైన పిచ్చివేషాలు వేస్తున్నారని మండిపడిన నేతలు,దళిత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఎమ్మెల్సీ తాతా మధును తక్షణమే శాసనమండలి నుండి తొలగించాలని,బేషరతుగా స్పీకర్ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,సింగిల్ విండో అధ్యక్షులు,కౌన్సిలర్లు,సర్పంచులు ,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన జనసేన పార్టీ కరీంనగర్ మహిళా విభాగం

కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజాకలం)

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులకు దరఖాస్తు చే సుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఆన్‌లైన్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో అర్హులైన నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని జనసేన పార్టీ వీర మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులకు పూర్తి స్థాయిలో అవకాశం కల్పిం చకుండానే ధ్రువపత్రాల పరి శీలన చేపట్టడం సరికాదం టూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.జనసేన పార్టీ నాయకుడు కాస రాజు మరియు కరీంనగర్ జిల్లా జ నసేన పార్టీ వీర మహిళా విభాగం నాయకురాలు రాగు ల శిరీష ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్య ను వివరించారు. అంగన్‌వా డీ టీచర్లు,హెల్పర్ల పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చే సుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినప్పటికీ, నో టిఫికేషన్ వెలువడినప్పటి నుంచి సంబంధిత వెబ్‌సైట్ సక్రమంగా పనిచేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లారు.సర్వర్, సాంకేతిక స మస్యల కారణంగా ఎంతో మంది అర్హులైన అభ్యర్థులు ఇప్పటికీ దరఖాస్తులు స మర్పించలేకపోయారని తె లిపారు. ఒకవైపు దరఖాస్తు ప్రక్రియ పూర్తికాకపోగా, మ రోవైపు వెరిఫికేషన్ నిర్వ హించడం అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తోందని విమర్శించారు. సాంకేతిక లోపాలకు నిరుద్యోగులను బాధ్యులను చేయడం ఎం తవరకు సమంజసమని ప్ర శ్నించారు.అర్హులైన ఒక్క అభ్యర్థికి కూడా అన్యాయం జ రగకుండా ప్రస్తుతం కొనసాగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియ ను తక్షణమే నిలిపివేయా లని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ సమస్యలను పూర్తిగా పరిష్కరించి, దరఖాస్తుల సమర్పణకు మరికొన్ని రోజుల గడువు ఇవ్వాలని కో రారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ సమాన అవకాశం కల్పిస్తూ పారదర్శకంగా వెరిఫికేషన్ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నా యకులు కందుల రాజిరెడ్డి,వీర్ల శ్రీనివాసరావు,పొన్నాల తిరుపతి,శకుంతల,మ హాదేవుని రాజకుమార్, పుప్పాల అన్వేష్‌రెడ్డి, జంగమహేష్,సృజన్‌తో పాటు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

– రాఘవాపూర్ ఇందిరమ్మ ఇళ్ల కోసం సీపీఎం..బీఆర్ఎస్ వినతి

పెద్దపల్లి:సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో పేదల సొంతింటి కల నెరవేరకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం నాయకుడు కల్లెపల్లి అశోక్,బీఆర్ఎస్ నాయకుడు తాడిచెట్టి శ్రీకాంత్ తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల సమయంలో పేదలకు ఇళ్లు నిర్మిస్తామని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక అమలులో తీవ్ర జాప్యం చేస్తూ పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారు మండిపడ్డారు.సొంత ఇల్లు లేక ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న అర్హులైన లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ,ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం దారుణమన్నారు.ఈ నేపథ్యంలో సీపీఎం–బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ రాములుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఘవాపూర్ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా ప్రకటించాలని,ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేస్తూ తక్షణమే అనుమతులు, నిధులు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో గ్రామస్తులను సమీకరించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.పేదల సొంతింటి కలను కాగితాలకే పరిమితం చేయకుండా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోదుంపల్లి శ్రవణ్,కుమ్మరి నవీన్,శ్రీశైలం,సందీప్, ప్రకాష్,అభి తదితరులు పాల్గొన్నారు.

పథకాలకు కత్తెర వేసే కుట్ర జరుగుతోంది

–బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్

–ప్రజావాణి ఎంపీడీవో కు బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం

పెద్దపల్లి:సెప్టెంబర్ 07:
(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమైందని బీఆర్ఎస్ కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ విమర్శించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రియాంకకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన వివిధ హామీలను 100 రోజులు మరియు 1000 రోజుల పాలన పూర్తి అవుతున్నా నెరవేర్చలేకపోయారని,ప్రభుత్వం ప్రజలను పూర్తిగా దగా చేసిందని ఆరోపించారు.కొత్త హామీల అమలును పక్కనపెట్టి,ఉన్న సంక్షేమ పథకాలను సైతం ఎత్తివేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు బీమాకు ఇన్స్యూరెన్స్



ప్రీమియం చెల్లించకపోవడంతో పథకం భవిష్యత్తుపై రైతులు ఆందోళన చెందుతున్నారని,అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలుపై కూడా నీలినీడలు అలుముకున్నాయని పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని,ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నట్టేట ముంచారని మండిపడ్డారు.

పింఛన్లు పెంచుతామని వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులను ఆశ చూపి వంచించారని, మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో పలువు రు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ శ్రీరాములుతో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.కమాన్ పూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన జి.స్వప్న గ్రామ శివారులోని తమ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటూ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్న జి.రమేష్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కమాన్ పూర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన వడ్డేపల్లి చైతన్య తాను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీకాం పూర్తి చేశానని, తనకు ఎక్కడైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన షాహిదా తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కరూర్ చేయాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన దుగ్గంపూడి శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సర్వేనెంబర్ 58 లో గల భూమి పై హైకోర్టులో కేసు నడుస్తుందని అక్కడ అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించకుంటే సర్కార్‌ను గద్దె దించుతాం

–పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అరెస్ట్

–బీజేపీ చలో అసెంబ్లీ ఉద్రిక్తం..సంజీవరెడ్డి సహా పలువురు అరెస్ట్

పెద్దపల్లి,సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ,బీజెవైఎమ్ సంయుక్తంగా చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది.అసెంబ్లీ ముట్టడికి యత్నించిన పెద్దపల్లి బీజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులను,కార్యకర్తలను పోలీసులు సోమవారం హైదరాబాద్ అసెంబ్లీ సమీపంలో అరెస్ట్ చేసి అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించడానికి అనుమతి నిరాకరించడం ప్రభుత్వ వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది విద్యార్థుల ప్రాథమిక హక్కు,అది ప్రభుత్వం వేసే భిక్ష కాదు అని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు కావస్తున్నా,ప్రజా పాలన పేరుతో బూటకపు మాటలతో కాలయాపన చేస్తోందే తప్ప విద్యార్థుల,ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.విద్యావ్యవస్థను నాశనం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. బకాయి పడిన ఫీజులను వెంటనే చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం

– మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

– హామీల అమలుపై ప్రజావాణిలో బీఆర్ఎస్ వినతిపత్రం

పెద్దపల్లి,సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నమ్మి ప్రజలు ఓటేస్తే, అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం వాటిని విస్మరించిందని విమర్శించారు. రైతులు,మహిళలు,యువత, విద్యార్థులు,నిరుద్యోగులు,పింఛన్‌దారులు సహా అన్ని వర్గాలకు ఇచ్చిన మాట తప్పారని, ఇప్పటివరకు నెరవేర్చిన హామీలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై ప్రజల తరఫున నిరంతరం ఒత్తిడి తెస్తామని,పెండింగ్ హామీలన్నీ అమలు చేసే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అనంతరం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేద,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మహిళలు,యువతకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభవంతులు

కావాలి - దాస్యం అభినవ్ భాస్కర్

హనుమకొండ సెప్టెంబర్ 7 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్,సర్వోదయ మిత్ర మండలి ఆధ్వర్యంలో,జూ= నిధుల ద్వారా ఎ.జి.ఎ ఇన్ఫ్రా వారి సహకారంతో వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు 250 ఉచిత పి.టి. డ్రెస్సులను వారి కుటుంబ సభ్యులతో కలిసి పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్,60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ అనంతరం ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ప్రణయ్ భాస్కర్ సతీమణి సబితా భాస్కర్,కుమార్తె అపూర్వ భాస్కర్, పాఠశాల హెడ్ మాస్టర్ సురేష్, ఉపాధ్యాయులు,ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,డివిజన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురువులు జీవితాన్నిస్తారు..!

తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు భవిష్యత్‌కు బాటలు వేస్తారు

వర్ధన్నపేటలో ఘనంగా గురుపూజోత్సవం.. ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఎంపీడీవో శ్రీమతి వెంకటరమణ

సెప్టెంబర్ 7 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారని, సమాజంలో గురువుల పాత్ర అత్యంత ఉన్నతమైనదని వర్ధన్నపేట ఎంపీడీవో శ్రీమతి వెంకటరమణ అన్నారు. గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో వెంకటరమణ హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎంఈఓ మామునూరి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చదువు చెప్పేవారు మాత్రమే గురువులు కారని, సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరూ గురువులేనన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని అన్నారు.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వారిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో తల్లిదండ్రుల కృషి ఎంత ముఖ్యమో, గురువుల కృషి కూడా అంతే కీలకమని పేర్కొన్నారు. గురువుల పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ అంకితభావం, గౌరవ భావంతో మెలగాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంసా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాయత శ్రీనివాస్, కృష్ణ, సీహెచ్ రమేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మనుచేందర్ రెడ్డి, అశోక్, బండ రమేష్, కుసుమ కుమారస్వామి, సురేష్ గుడికందుల, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి గ్రామసభలో బిఆర్ఎస్ వార్డ్ మెంబర్ల నిరసన ఘోరావ్

- ప్రజారోగ్యం, మౌలిక వసతులపై ప్రజాప్రతినిధుల గళం

(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 07, ప్రజాకలం ప్రతినిధి: మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర ఉద్రిక్తత, నిరసనల నడుమ కొనసాగింది. గ్రామంలో పేరుకుపోయిన పారిశుధ్య సమస్యలు, నిలిచిపోయిన అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్లు సభ వేదికగా తమ నిరసన గళాన్ని విప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వార్డ్ మెంబర్ల ప్రధాన డిమాండ్లు:

కాలువల శుభ్రత ఉ బ్లీచింగ్: ఊరంతా మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని, వెంటనే సైడు కాలువలను శుభ్రం చేయించి, వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కోరారు.

దోమల నివారణ: సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో గ్రామంలోని ప్రతి వీధిలో వెంటనే దోమల మందు (ఫాగింగ్) కొట్టించాలని డిమాండ్ చేశారు.

కోతులు, పిచ్చి కుక్కల సంచారం: గ్రామంలో కోతులు, పిచ్చి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయి చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయని, వెంటనే వాటిని పట్టించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు.

రోడ్ల నిర్మాణం:గతంలోనే ప్రభుత్వ నిధుల నుండి మంజూరైన అంతర్గత రోడ్ల నిర్మాణపనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామనివార్డ్ మెంబర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులుతుంగరాజు,ఇస్లావత్ హరీష్, చిన్నపెల్లి విజయ, బొట్ల వెంకన్న, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యం డెలివరీని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- డిఫాల్ట్ రైస్ మిల్లర్లు బకాయిలు చెల్లించకుంటే ఆస్తులపై చర్యలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

2025-26 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్,రబీ పంటల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ,డిఫాల్ట్ రైస్ మిల్లర్లు, బకాయిల చెల్లింపులు,గోదాముల లభ్యత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బియ్యం డెలివరీలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేసేలా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు తమ బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు.బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ఆస్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.బకాయిలను పూర్తిగా చెల్లించిన రైస్ మిల్లర్లకు తదుపరి సీజన్‌లో ధాన్యం అలాట్మెంట్ చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు.మిల్లర్లు తమ బకాయిలను సకాలంలో చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.

వానాకాలం ధాన్యం కొనుగోళ్లను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల అనంతరం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ గోదాములను అనుమతి లేకుండా ఎవరికీ కేటాయించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గోదాముల లభ్యత, నిల్వ సామర్థ్యం,వినియోగానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.సీఎంఆర్ డెలివరీ,ధాన్యం నిల్వ,గోదాముల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్,సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులపై దౌర్జన్యం ప్రజాస్వామ్యానికే మచ్చ

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

- పెద్దపల్లిలో బీఆర్ఎస్ ధర్నా...కాంగ్రెస్ వైఖరిపై దాసరి ఆగ్రహం

పెద్దపల్లి:సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యంపై జరిగిన తీవ్ర దాడి అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధులపై పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసనగా సోమవారం పెద్దపల్లి బస్టాండ్ జంక్షన్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీలో నిలదీసేందుకు వెళ్లిన ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకుని తోపులాటకు దిగడం అత్యంత విచారకరమన్నారు.కేటీఆర్, హరీశ్‌రావు,జగదీశ్‌రెడ్డి,గంగుల కమలాకర్ లతో పాటు ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని,ఈ తోపులాటలో పలువురు నేతలకు గాయాలు కావడం ప్రభుత్వ అణచివేత ధోరణిని స్పష్టం చేస్తోందని మండిపడ్డారు.ప్రజల సమస్యలను చర్చించే పవిత్రమైన అసెంబ్లీ వేదిక వద్దే ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం అంటే ప్రజల గొంతును అడ్డుకోవడమేనని ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై ఉన్న ప్రజా అసంతృప్తిని తట్టుకోలేకే అరెస్టులు,పోలీసు బలప్రయోగాలకు పాల్పడుతోందని విమర్శించారు.వెంటనే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసుల అక్రమ నిర్బంధాలకు బీఆర్ఎస్ బెదిరేది లేదని,ప్రజా సమస్యలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించం

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

- పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

పెద్దపల్లి:సెప్టెంబర్ 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు,సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ డేటా నమోదును పరిశీలించిన ఆయన,పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుల స్థితిగతులపై ఎస్ఐ నరేష్‌ను అడిగి తెలుసుకుని,కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు,సిబ్బంది సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో 90 శాతం సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే సంఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకోవడం, సమన్వయంతో పనిచేయడం, తక్షణమే స్పందించడం అనే మూడు సూత్రాలను తప్పక పాటించాలని స్పష్టం చేశారు.

దృశ్యమాన పోలీసింగ్‌కు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని,రౌడీషీటర్లు, చట్టవ్యతిరేక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని హెచ్చరించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని,విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదురైతే హెడ్‌క్వార్టర్స్ నుంచి ప్రత్యేక బృందాల సహకారం అందిస్తామని సీపీ స్పష్టం చేశారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీలకు పున్నెలు విద్యార్థులు

సెప్టెంబర్ 7 ఐనవోలు :-(ప్రజాకలం ప్రతినిధి) హనుమకొండ లోని గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల యందు జిల్లా స్థాయి యోగాసన పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి సెప్టెంబర్ 11,12 తేదీలలో కరీంనగర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు 8 సంవత్సరాల నుండి పది సంవత్సరాల కేటగిరీలో రాజేందర్ అలాగే 12 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు కేటగిరీలో జడ మానస మరియు ఇల్లందుల హర్షవర్ధన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత్ కుమార్ మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు కిషన్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేసినారు. రాష్ట్రస్థాయిస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ ప్రథమ పౌరులు సర్పంచ్ ఉస్మాన్ గారు పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్పర్సన్ తదితరులు అభినందించారు

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాటా మధు వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం

- ప్రజాస్వామ్య వ్యవస్థను, స్పీకర్ పదవిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ తీవ్ర ఆగ్రహం

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 07, ప్రజాకలం ప్రతినిధి: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాటా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ తీవ్రంగా ఖండించారు.



ఈ సందర్భంగా కందికట్ల అనిల్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే శాసనసభ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా మాట్లాడటం తాటా మధు రాజకీయ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి. అధికారం కోల్పోయిన బాధలో ఇష్టానుసారంగా మాట్లాడటం బీఆర్ఎస్ నేతలకు తగదు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కందికట్ల అనిల్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే, ప్రతిపక్ష నేతలు నిర్మాణాత్మక విమర్శలు చేయకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉందని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ యువత తగిన రీతిలో ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెబుతారని కందికట్ల అనిల్ హెచ్చరించారు.

రైతు ఒరిజినల్ పట్టాదారు పాస్‌బుక్ మిస్సింగ్.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రైతు

(వరంగల్/పర్వతగిరి)సెప్టెంబర్ 07, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన రైతు బండి వీరస్వామి, తండ్రి కొమురయ్య తన వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ పట్టాదారు పాస్‌బుక్ పోయిందని పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు 3 నెలల క్రితం పర్వతగిరి నుంచి దౌలత్‌నగర్ గ్రామానికి వెళ్తున్న సమయంలో తన వద్ద ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ పట్టాదారు పాస్‌బుక్ ఎక్కడో పడిపోయినట్లు గుర్తించారు. పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ పాస్‌బుక్ ఆచూకీ లభించకపోవడంతో పర్వతగిరి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పట్టాదారు పాస్‌బుక్‌లో వ్యవసాయ భూమికి సంబంధించిన కీలకమైన వివరాలు ఉండటంతో, ఎవరికైనా పాస్‌బుక్ లభిస్తే పర్వతగిరి పోలీస్ స్టేషన్‌కు లేదా బండి వీరస్వామికి సమాచారం అందించాలని కోరారు. పట్టా పాస్‌బుక్ గుర్తించిన వారు దుర్వినియోగం చేయకుండా వెంటనే సంబంధిత రైతు ఫోన్ నంబర్ ం917569612624 కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మొత్య తండా చెరువు కు హద్దులను, నక్ష ఏర్పాటు చేయాలి

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 07, ప్రజాకలం ప్రతినిధి.ముత్య తండా చెరువు అన్యాక్రాంతం కాకుండా చెరువు చుట్టుకొలత వేసి హద్దులు నాటి నక్ష ఇవ్వాల్సిందిగా గ్రామ సర్పంచ్ భూక్య నరేష్, వార్డు సభ్యులు ప్రజావాణిలో ఎంపీడీవో శంకర్ నాయక్ కు ఫిర్యాదు చేశారు.

రేషన్ బియ్యాన్ని మోత్య తండాలో ఇవ్వాలి..

ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రావూరు గ్రామానికి వెళ్లి తీసుకోవటనికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కావున డీలరు మొత్య తండా గ్రామంలో కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఇవ్వాల్సిందిగా సర్పంచ్ భూఖ్య నరేష్ ప్రజావాణిలో ఎంపీడీవో శంకర్ నాయక్ ఫిర్యాదు చేశారు .

విద్యుత్తు లూస్ లైన్ సమస్యలు పరిష్కరించాలి..

రావూరు, మో త్య తండా , సిత్య తండా , గుగులోత్ తండా లలో వేలాడుతున్న కరెంటు వైర్లను సరిచేసి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా చూడాల్సిందిగా రెండు గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య నరేష్, గుగులోత్ భద్రమ్మ , లక్ష్మీనారాయణ, గడ్డి యాకయ్య , విజయ్, దాసు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలకు నిరసన

సెప్టెంబర్ 7 అయినవోలు:-(ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అయినవోలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐనవోలు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ నాయకత్వంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పదవుల గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాతా మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రుచికి... సేవలకు కొత్త చిరునామా ఎలా యస్ ఆర్ గ్రాండ్..!

- వర్ధన్నపేటలో ఘనంగా ఏసీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం
- నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలతో ప్రజల మన్ననలు పొందాలి
- మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు



సెప్టెంబర్ 7 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలా యస్ ఆర్ గ్రాండ్ ఎ సి రెస్టారెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణంలో ఆధునిక వసతులతో నూతన రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడం ద్వారా వినియోగదారుల ఆదరణ పొందవచ్చన్నారు. కేవలం రుచికరమైన ఆహారమే కాకుండా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం కూడా వ్యాపార సంస్థల విజయానికి కీలకమని పేర్కొన్నారు. నాణ్యత, పరిశుభ్రత, సేవలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని నిర్వాహకులకు సూచించారు. వ్యాపార రంగంలో గ్రాండ్ ఎ సి రెస్టారెంట్ మరింత అభివృద్ధి సాధించి వర్ధన్నపేట ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన

420 హామీల అమలుపై ఎంపీడీఓకు వినతిపత్రం - తక్షణమే హామీలు నెరవేర్చాలని డిమాండ్

సెప్టెంబర్ 7 అయినవోలు: (ప్రజాకలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అయినవోలు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ నాయకులు తక్కళ్లపెల్లి చందర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయంలో ఎంపీడీఓకు 420 హామీలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపెల్లి చందర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలలో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ గడ్డం రఘువంశీ గౌడ్, సర్పంచ్ షేక్ ఉస్మాన్ అలీ, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, మాజీ దేవస్థాన చైర్మన్ మునిగాల సమ్మయ్య, సీనియర్ నాయకులు దుపెల్లి కొమ్మురయ్య, గుంషావాలి, అడ్డగూడి సతీష్, పుల్యాల రాజిరెడ్డి, మారుపట్ల నరేష్, కట్కూరి రాజు, పిడుగు రవీందర్, కోలా సంపత్, దేవేందర్ రావు, తాటికాయల కుమార్, జన్ను రాజు, కొత్తూరి రాజు, కాటబోయిన అశోక్, దుపెల్లి రాజు, కొత్తూరి జాన్సన్, మందపురి రాజు, చందు, రాజకుమార్, కళ్యాణ్, అఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ సెప్టెంబర్ 07 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఒక సమస్య పరిష్కారానికి ఒకటి కంటే ఎక్కువ శాఖల ప్రమేయం ఉన్నప్పుడు ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీని పరిశీలించి, అర్హత, నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ. రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ లో విషాదం

- ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 07 (ప్రజా కలం) : నాగర్‌కర్నూల్ మండలం మల్కాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడం వలన రైతు ఎడ్ల బాలస్వామి (44) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. బాలస్వామి తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిందని ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి బాలస్వామి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారుమృతుడు బాలస్వామి మల్కాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో బాలస్వామి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రైతు మృతితో మల్కాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు.

వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ సెప్టెంబర్ 07 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

రానున్న వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలు సహోదర భావంతో, కలిసి మెలసి జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలు మొత్తం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైర్లను సరి చేస్తామని చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ వంతుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి శోభాయాత్రకు అనుకూలంగా మారుస్తామని వివరించారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

వినాయక ఉత్సవాలు శాంతియుతంగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ జానకి షర్మిల.

ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో గణేష్ ఉత్సవాలు మొత్తం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకలకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగంతో పోలీసు శాఖ సమన్వయంతో పని చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, శాంతి కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజయ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 07:

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విజయ డైరీ పార్లర్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి మహబూబ్ నగర్ మండల సమాఖ్య ద్వారా ఈ విజయ డైరీ పార్లర్‌ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విజయ డైరీకి సంబంధించిన వివిధ పాల ఉత్పత్తులను ఈ పార్లర్‌లో అందుబాటులో ఉంచి విక్రయించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చే అధికారులు, సిబ్బంది, ప్రజలకు విజయ డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా పార్లర్‌ను ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా డైరీ శాఖ డి.డి శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం లో 100 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళ పంపిణీ

ఖమ్మం సెప్టెంబర్ 07(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు నడుపుచున్న ఖమ్మం రోటరీ ట్రస్ట్ ద్వార 100 మంది దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో తయారుచేయబడిన కృత్రిమ కాళ్ళు పంపిణీ చేయుట జరిగినది . ఈ ప్రాజెక్టు వ్యయం మొత్తము 4,85,000/- (నాలుగు లక్షల ఎనబది వేలు). అమెరికాలోని ఏకం , యూ ఎస్ ఏ వారు విరాళముగా యిచ్చినారు . ప్రస్తుత సంవత్సరము వారు నాలుగు లేదా ఐదు సార్లు ఈ విధముగా సహాయము చేయుచూ ప్రమాదవశాత్తు , మధుమేహవ్యాధి లేక ఇతర కారణముల వలన కాళ్ళు కోల్పోయిన వారికి ఉచితముగా జైపూర్ సాంకేతికతతో కాళ్ళను ఖమ్మంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం యందు తయారుచేసి యిచ్చుట జరుగుచున్నది . ఏకం సంస్థ వారు చేయుచున్న సహాయము మరువరానిది . వారి సేవలను పలువురు వక్తలు కొనియాడినారు . ఈ కార్యక్రమములో పాల్గొన్న వారు ఖమ్మం రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్ , కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కోశాధికారి వంగల జగన్నాధం , సర్వీస్ కోఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు హరి శ్రీనివాస్ , కార్యదర్శి ప్రసాద్ , కోశాధికారి రామకృష్ణ , నల్లమోతు రవీంద్రనాథ్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమమును విజయవంతము చేసినారు .

పాఠశాలల్లో పరిశుభ్రతపై నిర్లక్ష్యం సహించేది లేదు

- బాధ్యులపై కఠిన చర్యలు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్
- మాడ్రన్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- పారిశుధ్య నిర్వహణపై ఆగ్రహం - హెచ్ఎంకు షోకాజ్ నోటీసు జారీకి ఆదేశం

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 07:

పాఠశాలల ఆవరణలో పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హెచ్చరించారు. సోమవారం మహబూబ్ నగర్‌లోని మాడ్రన్ పాఠశాలను ఆయన మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ సింగ్(ఎంఈఓ)తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, తరగతి గదుల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో పారిశుధ్య పరిస్థితులపై అదనపు కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అజాగ్రత్త వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎం.ఈ.ఓను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచేలా తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాలల్లో పరిశుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, నిర్లక్ష్యం వహించే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలుతీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు.

వడ్గావ్‌లో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

తానూర్, సెప్టెంబర్ 07(ప్రజా కలం):

వడ్గావ్ గ్రామంలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచ్ సుమన్ బాయి - గోవిందరావు పటేల్, జీపీఓ రమణ, పంచాయతీ కార్యదర్శి భరత్ రెడ్డి ఈ కార్డులను లబ్ధిదారులకు అందించారు,ఈ కార్డులతో రేషన్ పంపిణీ మరింత వేగంగా, పారదర్శకంగా జరుగుతుందని సర్పంచ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వైశాలి, రేషన్ డీలర్ కులకర్ణి శంకర్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత పాలనపై బీఆర్ఎస్ భారీ రణభేరి

నూగూరు వెంకటాపురంలో 200 బైక్‌లతో నిరసన ర్యాలీ

ములుగు : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు కాకపోవడాన్ని నిరసిస్తూ ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో సుమారు 200 బైక్‌లతో నిరసన ర్యాలీ స్థానిక వీధుల్లో చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వెంకటాపురం మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీతో హోరెత్తించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు."అబద్ధపు హామీలతో నమ్మించి, అధికార పీఠం ఎక్కిన తర్వాత ప్రజలను విస్మరించారు. ఇంతకుముందు ఒక లెక్క... ఇప్పుడు ఒక లెక్క! కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నెరవేర్చకపోతే గద్దె దింపుతాం" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఆరు గ్యారెంటీలను పాతరేసి, 420కు పైగా హామీలను బొందపెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన ప్రజా కంటకంగా మారిందని, రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులను నమ్మించి గొంతు కోశారని విమర్శించారు. ప్రతి హామీ నెరవేరే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం ఆగదని, వీధి వీధినా కాంగ్రెస్ నయవంచనను ఎండగడతామని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన 150 మంది యువకులు

గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మనీష్ అధ్యక్షతన పెద్ద సంఖ్యలో యువత మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా,వారికీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిరు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా జీవన్, రుచిత్,వేణు,కిరణ్, ఆకాశ్, సంపత్, సోహెల్,కారుణ్య, సంతోష్, శ్రీ చరణ్, సాయి కమల్, సాయి తేజ, శేషాంత్, ఆదిత్య, సాయి కిరణ్, రాజక్, శివ, వంశీ,మనోజ్, కార్తికేయ, సన్నీ, వివేక్,రాఖీ, సందీప్, విక్కీ, అనిల్ యారా, సాయి శివ, అనిల్, శ్రీకాంత్, అజయ్, చరణ్, సాయి,హరీష్, రాకేష్, బన్నీ, రేవంత్, సిద్ధు, సంజయ్, నిఖిల్, అన్వేష్, భారత్, సూర్య, జయంత్, హర్ష వర్ధన్, జంగంపెల్లి సాయి, సాయి చరణ్ (బ్యారెక్స్) తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. యువత భవిష్యత్‌తో పాటు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రజల్లో,ముఖ్యంగా యువతలో బిఆర్ఎస్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ అణచివేతకు వ్యతిరేకంగా కూసుమంచిలో బీఆర్ఎస్ భారీ ధర్నా

- పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన

పాలేరు సెప్టెంబర్ 07(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కూసుమంచి చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ.. ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణి ఎక్కువకాలం సాగదని, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్,మాజీ ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రైతు క్షేత్రాల్లో పత్తి, పెసర పంటల పరిశీలన

- సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి

పాలేరు సెప్టెంబర్ 07(ప్రజా కలం న్యూస్) కుసుమంచి మండలం పరిధిలోనే సోమవారం తురకగూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించిన పత్తి విత్తనాలతో సాగు చేస్తున్న పంటలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సోమవారం పరిశీలించారు. కపాస్ కిసాన్ పథకం ద్వారా 100 శాతం రాయితీపై పత్తి విత్తనాలు పొందిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆమె సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నియంత్రణకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పురుగుల ఉధృతి, పంట దశను బట్టి వ్యవసాయ శాఖ సూచించిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని ఆమె తెలిపారు.

పెసర పంట దిగుబడిపై పరిశీలన

అనంతరం తురకగూడెం గ్రామానికి చెందిన రైతు గణపారపు మల్సూర్ ఆత్మనిర్భరతా మిషన్ పథకం ద్వారా సబ్సిడీపై పొందిన పెసర విత్తనాలతో సాగు చేసిన పంటను రామడుగు వాణి పరిశీలించారు. పంట కోత పూర్తయిన నేపథ్యంలో రైతుతో పెసర గింజల నాణ్యత, పంట దిగుబడి తదితర అంశాలపై చర్చించారు,

పెసర పంట దిగుబడి సంతృప్తికరంగా ఉందని రైతు మల్సూర్ తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులతో మంచి దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో తురకగూడెం గ్రామ సర్పంచ్ బుర్ర కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబాతో పాటు పలువురు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 7, ప్రజా కలం: గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.

సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో వారు మాట్లాడారు. చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్య సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. వైద్యులు రోగుల ఆరోగ్య పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన చికిత్స అందించాలన్నారు. అనవసరంగా ఇతర ఆసుపత్రులకు రోగులను రిఫర్ చేస్తే సంబంధిత వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆసుపత్రిలో వివిధ అభివృద్ధి పనులు, మరమ్మతుల కోసం ఇప్పటికే రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన వైద్య పరికరాల కొనుగోలు, ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ షెల్టర్ హోమ్ నిర్మాణానికి నిధులు అందుబాటులో ఉన్నందున అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. రోగులకు అందించే ఆహారాన్ని తయారు చేసేందుకు ఆసుపత్రి ఆవరణలోనే క్యాంటీన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 108 సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందించాలని, రోగులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ సేవలను కూడా మెరుగుపరచాలని తెలిపారు. ఆసుపత్రిలో టాయిలెట్లు, డ్రైనేజీ, తాగునీరు, పార్కింగ్ తదితర సమస్యలను గుర్తించి పక్కా ప్రణాళికతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి పర్యవేక్షకులు ఝాన్సీ లక్ష్మి, ఆర్ఎంవో వెంకటదాస్, సొసైటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, టీజీ ఎంఎస్ఐడీసీ డీఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులపై బీఆర్ఎస్ భారీ ధర్నా

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 7, ప్రజా కలం: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీ నిరసన, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను ఖండిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని అన్నారు. రాజకీయ విభేదాల కారణంగా ప్రజా ప్రతినిధులపై పోలీసు చర్యలు చేపట్టడం సరికాదని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు నిర్వహించే కార్యక్రమాలకు ప్రభుత్వం, పోలీసులు అడ్డంకులు సృష్టించకూడదని కోరారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో సంచలనం

ఇంట్లో పెట్టెలోనే వ్యక్తి మృతదేహం!

- కుటుంబ కలహాలే హత్యకు కారణమా.. భార్య కుమారుల కోసం పోలీసుల గాలింపు

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 7 ప్రజాకలం (ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో సంచలనం రేపిన దారుణ ఘటన వెలుగుచూసింది. జాంగిర్ అనే వ్యక్తి హత్యకు గురైనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఘటన జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. మృతుడు 3 రోజుల క్రితమే హత్యకు గురై ఉండవచ్చని సమాచారం తెలిసినట్లు మృతదేహాన్ని గోనెసంచిలో మూటకట్టి పెట్టెలో కుక్కి, గుట్టుచప్పుడు కాకుండా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నించినట్లు అనుమానిస్తున్నారు. అయితే తరలింపు ప్రయత్నం విఫలం కావడంతో మృతదేహాన్ని ఇంట్లోనే వదిలివేసినట్లు తెలుస్తోందన్నారు ఇంటికి తాళం వేసి మృతుడి భార్య, కుమారులు పరారైనట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అనుమానంపడిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అమ్రాబాద్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఇంటి తాళాలు తెరిచి పరిశీలించారు. ఇంట్లో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు ఘటనకు సంబంధించిన కీలక ఆధారాల సేకరణ కోసం క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించారు.

కుటుంబ కలహాలే హత్యకు దారితీశాయా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పెట్టెలో పెట్టి తరలించేందుకు ఎందుకు ప్రయత్నించారనే అంశంపైనా పోలీసులు ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు మత్తు పదార్థాలకు బానిసలనే ప్రచారం స్థానికంగా జరుగుతున్నప్పటికీ, దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదని తెలుస్తోందని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నట్లు అమ్రాబాద్ ఎస్సై హనుమంత్ రెడ్డి తెలిపారు క్లోస్ టీం ఆధారాలను సేకరిస్తున్నారు దర్యాప్తు పూర్తయిన వెంటనే ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తామని తెలిపారు మృతుడి భార్య కుమారుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు

తల్లాడలో సమైక్య భవనాలకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పెరిక నాగేశ్వరావు

తల్లాడ సెప్టెంబర్07(ప్రజా కలం న్యూస్):

తల్లాడ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సమైక్య భవనాల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ మహిళా సంఘాల కార్యకలాపాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మొత్తం ఆరు సమైక్య భవనాల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేసింది. ఇందులో తల్లాడ పట్టణంలో నాలుగు, నారాయణపురం గ్రామంలో రెండు సమైక్య భవనాలు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, స్వయం ఉపాధి, పొదుపు, రుణాలు తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగించేందుకు సమైక్య భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మించనున్న భవనాలను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు

అవసరమైన సహకారం అందిస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మి రెడ్డి, ఎంపీడీఓ అంబటి శ్రీధర్ రాజు, ఏపీఎం రవి కుమార్, ఏపీవో కోటయ్య, పంచాయతీ రాజ్ ఇంజనీర్ కార్తీక్, ఈ వో శ్రీ హరి క్రిష్ణ, నాయకులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, సరికొండ శ్రీనివాసరాజు, ముకర. ప్రసాద్, దానేష్, పెరిక కిరణ్ కుమార్, షేక్ కమల్ మహిళా వార్డు మెంబెర్స్, శీలం. నాగమణి, గుంటువల్లి కుమారి, అధికారులు ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం

- జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన
- క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తాం
- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత
- ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలి

ఖమ్మం, సెప్టెంబర్ 07(ప్రజా కలం న్యూస్)

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పుడైనా తనను సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని, చిన్న సమస్య అయినప్పటికీ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు తమ స్థాయిలో ధృవ పత్రం సమర్పణ నుంచి మినహాయింపు ఇవ్వలేరని పేర్కొన్నారు. వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి క్లరికల్ తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మిగిలిన అంశాల్లో ఎన్నికల సంఘం సూచించిన ధృవ పత్రాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన ధృవ పత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించి, విచారణకు హాజరయ్యే సమయానికి సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా సహకరించాలని కోరారు. రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అందరితో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 12 లక్షల 43 వేల 781 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటి వరకు ఒక లక్ష 75 వేల 858 మంది ఓటర్లకు నోటీసులు జెనరేట్ కాగా, ఒక లక్ష 36 వేల 787 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 17 వేల 555 విచారణలు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల సంఘం అనుమతించిన ధృవ పత్రాలపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన ధృవ పత్రాలు లేని ఓటర్లకు సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు ఉన్నప్పటికీ మ్యాపింగ్‌లో సమస్యలు ఉంటే విచారణ సమయంలో పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పేర్లలో తప్పులు, ఇతర క్లరికల్ పొరపాట్లు, వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు వంటి అంశాలను బీఎల్ఓకు స్వీయ ప్రకటన సమర్పించడం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటివరకు సహకరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఎస్ఐఆర్‌పై మరోసారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, అవసరమైన ధృవ పత్రాలు లేని వారికి సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు వీలైనంత సహకారం అందిస్తామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం నుంచే జిల్లా కలెక్టర్ ప్రజలకు, రాజకీయ పార్టీలకు మంచి అవగాహన కల్పించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఓసీ వర్గానికి చెందిన కొంత మంది ఓటర్లు తమ ధృవ పత్రాలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా సమస్యలు లేవని, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. జన్మతేదీ ఆధారంగా తల్లిదండ్రుల ధృవ పత్రాలు సమర్పించాలని కోరుతున్న సందర్భాల్లో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి సిహెచ్. రాజరాజేశ్వరి, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- 62 ఫిర్యాదులు స్వీకరణ

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 7 (ప్రజాకలం): ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర సమస్యలపై 62 ఫిర్యాదులు అందాయి.

పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణి అనంతరం పెండింగ్ దరఖాస్తులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. శాఖల వారీగా పెండింగ్ వివరాలను పరిశీలించి, తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలతో యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్) సమర్పించాలని ఆదేశించారు. పరిష్కారం సాధ్యం కాని దరఖాస్తులకు కారణాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను రెండు రోజుల్లోగా పరిష్కరించాలని, మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపాలిటీల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయి అధికారులు చురుగ్గా వ్యవహరించి పెండింగ్ కేసులను త్వరితగతిన క్లోజ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, డీఆర్‌డీవో నర్సింహులు, హౌసింగ్ పీడీ ఉపేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాతా మధు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- స్పీకర్ పీఠం గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- పరిమి. శ్రీనివాస రావు, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, సెప్టెంబర్ 07:

తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయని, ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా లేవని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు సోమవారం నాడు అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం రాజకీయ ప్రక్రియలో భాగమేనని, అయితే శాసనసభను నడిపించే స్పీకర్ స్థానాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం మాత్రం సరైన సంప్రదాయం కాదనిలిలి ఆయన పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తూ, సభా వ్యవహారాలను రాజ్యాంగ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యాఖ్యలు చేసే సమయంలో రాజకీయ నాయకులు తమ మాటల పరిధిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ భేదాలు వ్యక్తుల మధ్య ఉండవచ్చు.. కానీ రాజ్యాంగ పదవుల పట్ల గౌరవం విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలకు తావు ఉండకూడదని పరిమి శ్రీనివాస రావు అన్నారు. ఒక ప్రజాప్రతినిధి మాట్లాడే ప్రతి మాట సమాజంపై ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలపై రాజకీయంగా వివరణ ఇవ్వడంతో పాటు, ఆ వ్యాఖ్యల వల్ల కలిగిన అసంతృప్తికి బాధ్యత వహిస్తూ బహిరంగంగా తన వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలానే ప్రజాస్వామ్యంలో మాటల స్వేచ్ఛకు ఎంత ప్రాధాన్యత ఉందో, అదే విధంగా మాటలకు బాధ్యత వహించడం కూడా అంతే ముఖ్యమనిలిలి పరిమి శ్రీనివాస రావు అన్నారు. రాజకీయ నాయకులు పరస్పరం విమర్శించుకునే సమయంలో వ్యక్తిగత స్థాయిని దాటి రాజ్యాంగ వ్యవస్థలను, సామాజిక వర్గాలను ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని సూచించారు. తెలంగాణలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని, సామాజిక సమానత్వాన్ని, రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున తన గొంతు వినిపిస్తుందని పరిమి శ్రీనివాస రావు స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

నిర్మల్ సెప్టెంబర్ 07 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సిఈఓ సుదర్శన్ రెడ్డి, సోమవారం సాయంత్రం ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ జిల్లాల వారీగా పూర్తి చేసిన నోటీసుల జారీ, ఇంకా పెండింగ్ ఉన్న నోటీసులు, హియరింగ్ నిర్వహణ వివరాలు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ మొత్తాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ నోటీసులు, హియరింగ్ ప్రక్రియను ఉన్నతాధికారులకు వివరించారు. ప్రక్రియను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామన్నారు. వివిధ రకముల ఫారముల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియ మరో 5 రోజుల్లో పూర్తి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - మ్యాపింగ్ లేని, అనామలీస్ ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ

- నోటీసు జారీ చేసిన 7 రోజుల అనంతరం నిబంధనల ప్రకారం విచారణ

- హియరింగ్ అనంతరం డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు

- ఎస్ఐఆర్ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



ఖమ్మం, సెప్టెంబర్ 07(ప్రజా కలం న్యూస్)

ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, జారీ, విచారణలు, డేటా నమోదు తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, జనరేట్ చేసిన నోటీసులు, ఓటర్లకు నోటీసుల జారీ, నిర్వహించిన విచారణల వివరాలను సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన 1.75 లక్షల ఓటర్లకు సంబంధించి ఇప్పటివరకు 1.40 లక్షల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన నోటీసుల జనరేషన్, సంబంధిత ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను మరో ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని, ఇప్పటి వరకు సుమారు 20 వేల విచారణలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎటువంటి మ్యాపింగ్ లేని ఓటర్లు, అనామలీస్ ఉన్న ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేస్తున్నట్లు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోటీసు జారీ చేసిన అనంతరం కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూసి విచారణ నిర్వహిస్తున్నట్లు, విచారణ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే భావితరాలకు దిశానిర్దేశకులు

- విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత ఉపాధ్యాయులదే - జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

- 70 మంది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 07 (ప్రజా కలం): సమాజానికి మంచి పౌరులను అందించడంలో భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోనే ఉపాధ్యాయులలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మార్గనిర్దేశం చేస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 70 మంది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే నాకు అత్యంత గౌరవంమని మా తండ్రి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందువల్ల ఉపాధ్యాయ వృత్తి విలువ సమాజంపై ఉపాధ్యాయుల ప్రభావం నాకు వ్యక్తిగతంగా తెలుసని అన్నారు. విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల ప్రభావం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పే ప్రతి మాట ఇచ్చే ప్రతి సూచన విద్యార్థుల ఆలోచనా విధానాన్ని వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా గుర్తించి వారి సామర్థ్యాలను వెలికితీసేలా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానం అందించడం మాత్రమే కాకుండా సమస్యల సమయపాలన బాధ్యత విలువలు మానవత దృక్పథం వంటి మంచి లక్షణాలను పెంపొందించాలని సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించే పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అని తెలిపారు ఇంటలిజెంట్ యుగంలో ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు కూడా తమ బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలని కలెక్టర్ అన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేసుకుంటూ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచనలు సమస్య పరిష్కార సామర్థ్యం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి కలెక్టర్ హేమంత్ చేసేవాళ్లు అభినందనలు తెలిపారు ఈ సన్మానం పద్యాల విద్యారంగాన్ని కి అందిస్తున్న సేవలకు లభించిన గౌరవానికి ప్రతీక అన్నారు విద్యార్థుల విజయమే ఉపాధ్యాయుల సేవలకు నిజమైన గుర్తింపని కతెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్ నురుద్దీన్ రాజశేఖర్ రావు వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పల్లె నుండి ఢిల్లీ స్థాయికి ఎదిగిన కమ్యూనిస్టు టీవిఆర్ చంద్రం

- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

- భద్రాచలం నియోజవర్గంలో శాఖల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన టివిఆర్ చంద్రం

- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి నర్సారెడ్డి - ఘనంగా టివిఆర్ చంద్రం 20వ వర్ధంతి సభ

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, సెప్టెంబర్ 07:

ఏజెన్సీ ప్రాంతమైన కూనవరం మండలం నుండి వ్యవసాయ కూలి పోరాటాలతో ఉద్యమాలను ప్రారంభించి ఢిల్లీ జాతీయ స్థాయికి ఎదిగిన కమ్యూనిస్టు టివిఆర్ చంద్రం అని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సోమవారం అమరజీవి టివిఆర్ చంద్రం 20వ వర్ధంతి సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన టివిఆర్ చంద్రం స్తూపం వద్ద ఘనంగా జరిగింది. ముందుగా పార్టీ పతాకాని ఏజే రమేష్ ఆవిష్కరించగా టీవిఆర్ చంద్రం చిత్రపటానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి సిపిఐఎం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల సమస్యలపై కూనవరం మండలంలో టీవిఆర్ చంద్రం అనేక ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దౌర్జన్యాల కేతిరేకంగా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని చంద్రం ఉద్యమాలను నిర్మించాలని గుర్తు చేశారు. ఏజెన్సీలో ప్రారంభమైన టీవీఆర్ చంద్రం ఉద్యమ ప్రస్తావం ఢిల్లీ అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ తొలి అధ్యక్షుడిగా పోరాటాలు నిర్వహించే స్థాయికి ఎదిగారని అన్నారు. భద్రాచల నియోజ వర్గంలో పార్టీని నిర్మించిన బండారు చందర్రావు బత్తుల భీష్మారావు ఎల మంచి సీతారామయ్య బిఎస్ రామయ్య లతోపాటు టీవీఆర్ చంద్రం కూడా ఒకరిని అన్నారు. ఇందిరాగాంధీ నిర్వహించిన ఎమర్జెన్సీ నిర్బంధంలో సైతం టీవిఆర్ చంద్రం అజ్ఞాతంలో ఉండి పార్టీని నడిపించారని ఏజె రమేష్ అన్నారు. అటువంటి త్యాగ గనులు నిర్మించిన పార్టీని కాపాడుకో వడమే నేడు మన ముందున్న కర్తవ్యం అని ఏ జె రమేష్ స్పష్టం చేశారు.

శాఖల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన టివిఆర్ చంద్రం

ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

భద్రాచల నియోజవర్గంలో మొట్టమొదటి శాఖను టివిఆర్ చంద్రం కూనవరం కేంద్రంగా ఏర్పాటు చేశారని ఆ విధంగా నియోజకవర్గంలో శాఖల నిర్మాణానికి టి వి ఆర్ చంద్రం శ్రీకారం చుట్టారని ఎంబీ నర్సారెడ్డి అన్నారు. కడవరకు సాధారణ జీవితాన్ని గడిపిన భద్రాచలం నియోజకవర్గం లో పార్టీ నిర్మాణంతోపాటు విజయవాడ కేంద్రంగా రాష్ట్రస్థాయి లో అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. వ్యవసాయ కూలీలకు అండగా జరిగిన పోరాటాలలో భూస్వాములు పెత్తందారుల నుండి ఎన్నో బెదిరింపులు వచ్చిన టీవీఆర్ చంద్రం వెనకడుగు వేయకుండా కూలీల పక్షాన నిలబడి ఉద్యమాలు నిర్వహించారని నర్సారెడ్డి గుర్తు చేశారు. అనంతరం సిపిఐఎం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ భద్రాచలం నియోజవర్గ సిపిఐఎం నిర్మాతలలో ఒకరైన టీవిఆర్ చంద్రం బండారు చందర్రావు భీష్మారావు ల హత్యలు అనంతరం పార్టీని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యకర్తలను తయారు చేయడంలో ప్రత్యేక శైలి కలిగిన చంద్రం వందలాదిమంది కార్యకర్తలను నాయకులను తయారు చేశారని అన్నారు. కడవరకు నిస్వార్థ ప్రజా జీవితాన్ని గడిపిన టీవీఆర్ చంద్రం ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకొని ఆటుపోటులు అధిగమించి ఎర్రజెండాను కాపాడారని శరత్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి సీనియర్ నాయకులు బి బి జి తిలక్ పట్టణ కమిటీ సభ్యులు కొలగాని రమేష్ నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి నకిరే కంటి నాగరాజు చుక్క మాధవరావు కనక శ్రీ ఎస్డి ఫిరోజ్ ఐద్వా నాయకులు ఏం సుబ్బలక్ష్మి నాగలక్ష్మి ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవీంద్ర డివైఎఫ్ఐ అధ్యక్షులు సతీష్ బాబు, కిరణ్ అనిల్ తోపాటు టివిఆర్ చంద్రం కుటుంబ సభ్యులు స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు

యూజీసీ నెట్‌కు పటిష్ఠ ఏర్పాట్లు

– అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 7 (ప్రజాకలం): యూజీసీ నెట్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్య, పోలీసు, విద్యుత్, ఆర్టీసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) అర్హత కోసం జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో యూజీసీ నెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎం.ఎస్.ఏస్ ఇన్ఫోటెక్ సర్వీసెస్, ఫాతిమా విద్యాలయ, క్రిస్టియన్‌పల్లి కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 9న ఉదయం, సాయంత్రం రెండు విడతల్లో, 10న ఉదయం విడతలో ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ తదితర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు.

200-300 మీటర్ల పరిధిలో నిఘా... పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల చుట్టుపక్కల 200 నుంచి 300 మీటర్ల పరిధిలోని జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. బయోమెట్రిక్ ధ్రువీకరణ, సీసీ కెమెరాల నిఘా, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి కల్పించాలన్నారు. అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల మార్గాల్లో ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలతో పాటు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు.

దివ్యాంగులకు ప్రత్యేక వసతి... దివ్యాంగ అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా గ్రౌండ్ ఫ్లోర్‌లోనే సీటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ భద్రతను కట్టుదిట్టం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఉద్యోగాలు పేరుతో 8కోట్లు రూపాయలు మోసం

– రెవిన్యూ ఉద్యోగి అరెస్ట్ – ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి డబ్బులు వసులు చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు.

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, సెప్టెంబర్ 07 రెవిన్యూ డిపార్టుమెంటు లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కోర్ల కళ్యాణ్, తండ్రి లేట్) వెంకట కృష్ణ రావు, సమితి సింగారం గ్రామం, మణుగూరు మండలం, కొత్తగూడెం జిల్లా చెందిన అతను గత కొంత కాలంగా భద్రాచలం, మణుగూరు, పాల్వంచ, ఇల్లందు, చర్ల, దుమ్ముగూడెం, వాజేడు, బూర్గంపాడు, మరియు వివిధ ప్రాంతాలలో నివసించే నిరుద్యోగుల నుండి బీ టీ పీ ఎస్ మణుగూరు మరియు ఐటీసీ సారపాక కంపినిలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని 54 మందికి మాయ మాటలు చెప్పి వారి వద్ద నుండి సుమారు 8 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి వారికీ ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన విషయంలో భద్రాచలంకు చెందిన రాయల శ్రీను పిర్యాదు ఇవ్వగా అతని పిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు గత పది రోజుల క్రితం కేసు నమోదు చేసి కోర్ల కళ్యాణ్ కోసం వెతుకుతుండగా అతను తేది: 06. 09. 2026 న సాయంత్రం భద్రాచలంలో అదుపులోకి తీసుకొని విచారించగా కోర్ల కళ్యాణ్ గత కొంత కాలంగా ఆన్లైన్ నందు క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడని తేలింది. ఈ బెట్టింగ్ కోసం అతను తనకు తెలిసిన వారి వద్ద నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి ఆ డబ్బులు అన్నింటిని కూడా ఆన్లైన్ బెట్టింగ్ లో పోగొట్టుకున్నాన్నని తన నేరాన్ని అంగీకరించగా, సోమవారం రోజు భద్రాచలం మేజిస్ట్రేట్ గారి ముందు హాజరుపరిచి మేజిస్ట్రేట్ గారి ఉత్తర్వుల ప్రకారం కోర్ల కళ్యాణ్ ను రిమాండ్ నిమిత్తం తరలించడం జరుగుతుంది. మరియు ఇతనిపైన వివిధ ప్రాంతాలలో కేసులు నమోదు చేయడం జరిగింది అట్టి కేసులు అన్ని కూడా విచారణలో ఉన్నవి.

ఈ సందర్భంగా భద్రాచలం డి ఎస్పీ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తామని నిరుద్యోగులను నమ్మించి, వారి నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీస్ వారికీ తెలియజేయాలి అని, మరియు ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, బెట్టింగ్ యాప్‌లు, అక్రమ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు ఆకర్షితులై అనేక మంది తమ కష్టార్జిత డబ్బును కోల్పోతున్నారని, బెట్టింగ్‌లో నష్టపోయిన మొత్తాన్ని తిరిగి సంపాదించాలనే ప్రయత్నంలో మరింత డబ్బు పెట్టి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు లేదా అనధికారిక బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని పోలీసులు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు, యాప్‌లు, సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్ పేరుతో మోసానికి పాల్పడినా, అనుమానాస్పద లింకులు లేదా యాప్‌ల ద్వారా డబ్బులు డిపాజిట్ చేయమని కోరినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

తల్లాడ ప్రజావాణిలో వినతి పత్రాలు అందించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

- కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని బాకీ కార్డులు అందజేత

తల్లాడ సెప్టెంబర్ 7 ప్రజా కలం న్యూస్ కాంగ్రెస్ 1000 రోజుల అట్టర్ ఫ్లాప్ పాలన పై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు తల్లాడ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 మోస పూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలకు బాకీ పడ్డ పథకాలను అమలు చేయాలని ప్రజావాణిలో మండల ఎంపిడిఓ అధికారి గారికి స్వయంగా వినతి పత్రం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... 2,000 రూపాయల పెన్షన్‌ను 4,000 రూపాయలు చేస్తామని చెప్పి సంవత్సరాలైనా అమలు చేయలేదని, దానికి నిరసనగా కారేపల్లి మండలంలో వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, చదువుకునే విద్యార్థులకు స్కూటీలు, ఆర్థిక సాయం, విదేశీ విద్య అందిస్తామని చెప్పి నెరవేర్చకపోవడంతో వైరా పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. 33 నెలలకు గాను ఫించన్ దారులకు రూ. 66,000 బాకీ. రైతులకు రూ. 1,02,000 బాకీ, దివ్యాంగులు: రూ. 66,000 బాకీ పడిందని గుర్తు చేశారు మూడేళ్లైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా, కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రభుత్వం సరిగ్గా పనిచేయడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఉచిత విద్యుత్, నీటిపన్ను రద్దు మరియు రైతుబంధు వంటి గత ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం ఎరువుల సరఫరా సరిగా లేదని, యాప్‌ల పేరుతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన 2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, రైతు భరోసా, రైతు బీమా మరియు యువతకు ఉద్యోగాల కల్పన వంటి హామీలను ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోవడంలో విఫలమైందని విమర్శించారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఈ పరిస్థితులపై నిలదీసేందుకు అందరూ ఐక్యంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

1000 రోజుల కాంగ్రెస్ పాలనపై అచ్చంపేటలో ఘన విజయోత్సవ ర్యాలీ

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 07 ప్రజా కలం (ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో సోమవారం ఘనంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. అచ్చంపేట పట్టణంలోని హాజీపూర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన విజయోత్సవ బైక్ ర్యాలీ ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ఉత్సాహంగా కొనసాగించారు ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 1000 రోజుల కాలంలో గత పదేళ్లలో చేయనంతఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల బస్సు పాస్ ప్రయాణం 200 యూనిట్ల కరెంటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రభుత్వం చేసుకొందున లభిస్తుందని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని వంశీకృష్ణ విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినటువంటి ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందు ముందుకు వెళుతుందని తెలిపారు ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం కొత్త రేషన్ కార్డులు ఉంటే పథకాలు ఎన్నో అమలు చేసిన ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడం పరిపాటిగా ఉందని అన్నారు రాబోయే రోజుల్లో ప్రజలతో మమేకమై ప్రజా పాలనలోని నిక్షిప్తమై ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

బొమ్మలరామారం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

-ర్యాకల శ్రీశైలం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు

బొమ్మలరామారం, సెప్టెంబర్ 07 (ప్రజా కలం)

మండలంలోని 35 గ్రామాలలో ఎండిపోయిన పంటలను ప్రభుత్వమే పరిశీలన చేసి నష్టపరిహారం చెల్లించాలి అని యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఈ సంవత్సరం సరైన వర్షాలు కురువక పోవడం వల్ల పంటలన్నీ ఎండిపోతున్నాయని అన్నారు వ్యవసాయం కోసం లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టం పోయారని అన్నారు వర్షాలు రాని కారణంగా పెట్టిన పెట్టుబడులు రాకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎదురవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు స్వతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఈ ప్రాంతంలో సాగునీటి కోసం రైతాంగం వర్షంపై ఆధారపడి వ్యవసాయం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు ఈ ప్రాంతంలో సాగునీటి కోసం షామీర్పేట రిజర్వాయర్ గా చేసి రైతులకు సాగు,తాగునీరు అందించాలని అన్నారు లేనిచో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మధు, మల్లయ్య, కిషోర్, రామకృష్ణారెడ్డి,అంజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

హామీల అమలుపై గళమెత్తిన బీఆర్ఎస్

- కేటీఆర్, ఎమ్మెల్యేల అరెస్టుకు వేములవాడలో నిరసన

వేములవాడ సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ వేములవాడ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు,నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించినట్లు



నాయకులు తెలిపారు,రైతులు ఎదుర్కొంటున్న 22-ఏ భూముల సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరారు, ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేటీఆర్, ఎమ్మెల్యేల అరెస్టుపై నిరసన..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు,పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో సోమవారం నిరసన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను అమలు చేయడంతోపాటు 22-ఏ భూముల సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు,సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- పోలోగోని వెంకటేష్ గౌడ్

బొమ్మలరామారం,సెప్టెంబర్ 07 (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు,13 డిక్లరేషన్ లు, 6 గ్యారెంటీల పేరుతో నమ్మించి అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన ఇప్పటి దాకా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చెయ్యలేదు అని బొమ్మలరామారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు 8 రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో, నోడల్ అధికారి శ్యామలకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి కుటుంబంలోని అర్హులకు ప్రయోజనాలు అందించాలి అని అన్నారు ఆడబిడ్డలకి మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం,స్కూటీ అందించాలి అని,ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలి అని అన్నారు .

రైతన్నలందరికీ ప్రతి పంటకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ,పంటలకు బోనస్,24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించాలని అన్నారు రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12,000 సహాయం అందజేయాలని అన్నారు మండలంలోని 35 గ్రామాలలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని అన్నారు.

అర్హులైన నిరుద్యోగ యువతకు,నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు అమలు చేయాలని అన్నారు విద్యార్థులకు విద్యా భరోసా,పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు చేయాలని అన్నారు వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులకు, బీడీ కార్మికులకు పెంచిన 4 వేల పింఛన్ వెంటనే అమలు పరచాలని అన్నారు ఆటో అన్నలకి ఏడాదికి 12,000 రూపాయలు అందించాలి అని అన్నారు బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,విద్యార్థి,యువజన, రైతు వంటి వర్గాలకు ఇచ్చిన అన్ని డిక్లరేషన్ల హామీలను అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మండలంలోని వివిధ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ ఆగిపోయి మురికి కంపులో మునిగిపోయాయి అని వెంటనే పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి అని అన్నారు ప్రభుత్వ హామీలను అడిగితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల గురి చేస్తున్నారని వెంటనే వీటిని ఆపాలి అని అన్నారు .

కుటుంబంలోని అర్హులైన ప్రతి సభ్యుడికి ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల ప్రకారం ప్రయోజనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుదే బాల నరసింహ,మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ,బోనంకూ ర మల్లేష్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్, ప్యారారం రాములు, కోడిమల శ్యాంసుందర్ రెడ్డి, కొండోజు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్ ఆప్రజాస్వామ్యం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 07, ప్రజా కలం ప్రతినిధి:

అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే లని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శేరీలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ నాయకులు కొండాపూర్ డివిజన్, మార్తాండ నగర్ ఇంపీరియల్ హోటల్ వద్ద మెయిన్ రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ మెంబర్లు ఎన్నోసార్లు నల్ల దుస్తులు ధరించి పార్లమెంటుకు వెళ్లిన సందర్భాలు మర్చిపోయారా, మీ నాయకులకు ఒక నీతి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఒక నీతా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో ఇస్తానన్న 420 హామీలు, ఆరు గారెంటీలు వెయ్యి రోజులు (1000)గడిచిన ఇవ్వకపోవడాన్ని, అసెంబ్లీ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తారనే భయం తో ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టులు చేయడం జరిగిందని అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలో తమ నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రస్తావించే హక్కు ఉందని, అలాంటి ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పాలెకానీ, వారిని అడ్డుకోవడం, అరెస్ట్ చేయడం సమస్యకు పరిష్కారం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజలకు సంబంధించిన సమస్యలపై అసెంబ్లీలో సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని, లేకపోతే ప్రజలందరినీ చైతన్య పరిచి అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రవియాదవ్, సంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బాబు మియా, రోజా, మమత, శ్రీకాంత్, అల్లావుద్దీన్, సంతోష్, శివరాజ్, జుబేర్, ఖదీర్, రాహుల్ మరియు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుంకెట్ జడ్పీహెచ్ఎస్‌లో షూ, సాక్స్ పంపిణీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబరు 7:

మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూ, సాక్సులను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రథమ పౌరురాలు వనజ నర్సా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు తమ చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరియు విద్యార్థుల సౌకర్యార్థం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో చంచల్‌గూడ జైలు సిబ్బంది పిల్లల ప్రతిభ

క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం

జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఐపీఎస్

హైద్రాబాద్ సెప్టెంబర్ 7(ప్రజాకలం న్యూస్)

హైద్రాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సెప్టెంబర్ 5,6 తేదీలలో నిర్వహించిన టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 జాతీయ స్థాయి కరాటే పోటీలలో చంచల్‌గూడ జైలు సిబ్బంది పిల్లలు ఆరుగురు పాల్గొని తమ

తమ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ పోటీలలో బండారి ధాత్రి కుమితే విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించడం ప్రత్యేకంగా అభినందనీయమైన విషయం. జాతీయ స్థాయి పోటీలలో కఠినమైన పోటీని ఎదుర్కొని రజత పతకం సాధించిన ధాత్రి, తన తల్లిదండ్రులతో పాటు చంచల్‌గూడ జైలు సిబ్బందికి గర్వకారణంగా నిలిచారు. ధాత్రితో పాటు కటా విభాగంలో బక్క సుజయ్ దీప్,బక్క సహస్ర,చె. హంసలేఖ,చె. వినోద్ కుమార్, మరోజు కోవిద్ కాంస్య పతకాలు సాధించారు. చంచల్‌గూడ జైలు సిబ్బంది పిల్లలు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను చాటుతూ పతకాలు సాధించడం పట్ల జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించుకోవాలని సూచిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి,చంచల్‌గూడ కరాటే కోచ్ కరీం, అమృతరెడ్డి పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ పార్క్ ఏరియా అభివృద్ధికి 23.96 లక్షల CMC నిధులు మంజూరు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 277 డివిజన్ మహాదేవపురంలోని దేవేందర్ నగర్ లేఅవుట్ ల్యాండ్స్ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్ ఏరియా అభివృద్ధి కోసం ?23.96 లక్షల జవీజ నిధులు మంజూరయ్యాయి.

ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానికంగా పిల్లలకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా పార్క్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.

ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎఎఎ సెక్రెటరీ ఎండీ లాయక్, గణేష్, జగన్నాథ్, దేవేందర్ నాథ్ (2BHK), శ్రీనివాస్ ప్రసాద్, ప్రభాకర్, సంగమేశ్, యాదగిరి, విజయ్, నాగరాజు, సత్యనారాయణ, రాజేష్, షాహెద్, సాజిద్, బ్రహ్మచారీ, శ్రీనివాస్ (వార్డ్ మెంబెర్), జహంగీర్, మైనారిటీ నాయకులు అఫ్జల్ భాయ్, అంజలి, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

- మండపాలు, నిమజ్జన మార్గాలపై ముందస్తు ప్రణాళిక..

సోషల్ మీడియాపై నిఘా. - డీజీపీ సీవీ ఆనంద్.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 08 (ప్రజా కలం ప్రతినిధి) : ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులను ఆదేశించారు. ఉత్సవాల భద్రతపై సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తదితరులు పాల్గొన్నారు. గణేష్ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను ముందుగానే గుర్తించి పూర్తి వివరాలు సేకరించాలని డీజీపీ సూచించారు. గతంలో సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, సున్నితమైన, వివాదాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విగ్రహాల విక్రయ కేంద్రాల వద్ద బందోబస్తు కల్పించాలని, డీజేలు, బాణసంచా వినియోగంపై నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.

నిమజ్జన మార్గాలపై ప్రత్యేక దృష్టి..

గణేష్ నిమజ్జన ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి గుంతలు, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు, చెట్లు, వంతెనలు, ఫ్లైఓవర్లు తదితర సమస్యలను గుర్తించాలని డీజీపీ తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు,

లైటింగ్, సీసీ కెమెరాలు, ఈతగాళ్లను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో చెక్‌పోస్టులు, పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించాలని, సమస్యాత్మక వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై స్టేషన్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారంపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐ మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు పోలీస్‌శాఖ 'అండ'!

-పోలీస్ కొలువులకు ఉచిత శిక్షణ: 200 మంది అభ్యర్థులకు సువర్ణావకాశం

- లక్ష్యం దిశగా అడుగులు.. 60 రోజుల ఉచిత పోలీస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ ప్రారంభం!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 07: నిజామాబాద్ జిల్లాలో పోలీస్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు నిజామాబాద్ పోలీస్‌శాఖ అండగా నిలిచింది. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 60 రోజుల ఉచిత పోలీస్ రిక్రూట్‌మెం ట్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 200 మంది అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించనున్నారు. తెలంగాణ పోలీస్‌శాఖలో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం అందించ డంతో పాటు పోటీ పరీక్షలను సమర్థవం తంగా ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలనే ఉ ద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవ జ్ఞులైన అధ్యాపకులు,నిపుణులు అభ్యర్థులకు శిక్షణ అందించనున్నారు.

60 రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో కొనసాగనున్నాయి.

పోలీస్ రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షకు అవసరమైన వివిధ అంశాలపై అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ప్రశ్నలను వేగంగా, కచ్చితంగా పరిష్కరించడం, సమయపాలన, పరీక్ష విధానం, ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించడం వంటి అంశాల్లో నిపుణులు మార్గదర్శకత్వం అందించనున్నారు. అభ్యర్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శిక్షణ ఇవ్వడంతో పాటు నిరంతర సాధన ద్వారా పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించనున్నారు. లక్ష్యాన్ని సాధించా లి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్‌శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతపై ఆర్థిక భారం పడకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఉచిత రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 60 రోజుల శిక్షణను ఎంతో విలువైన అవకాశంగా భావించి ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతు లకు హాజరై, అధ్యాపకులు సూచించిన విధంగా కష్టపడి చదవాలని సూచిం చారు. శిక్షణకు హాజరవడం మాత్రమే కాకుండా ప్రతిరోజూ నేర్చుకు న్న అంశాలను పునశ్చరణ చేసుకుంటూ తమ బలహీన తలను గుర్తించి వాటిని అధిగమించేం దుకు కృషి చేయాలన్నా రు. స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో పోలీస్ ఉద్యోగాన్ని సాధించవచ్చని అభ్యర్థులకు కమిషనర్ భరోసా కల్పించారు. కార్యక్రమంలో గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, భాగ్య కిరణ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య కిరణ్, నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ సీటీసీ ఏసీపీలు లోకేష్ యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, నిజామాబాద్ టౌన్ సీఐ సతీష్‌కుమార్, శ్రీనివాస్, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీలత,సీసీఆర్‌బీ ఎస్సై వరప్రసాద్‌రెడ్డి, మూడో టౌన్ ఎస్ఐ హరిబాబు,ఆరో టౌన్ ఎస్సై నందీప్, ఐదో టౌన్ ఎస్సై సునీల్,సీసీఆర్‌పీ ఎస్సై వెంకట్రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 37 ఫిర్యాదుల స్వీకరణ

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

అధికారులకు నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఆదేశం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 07:

నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. స్వయంగా 37 ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ కార్యాలయం నుంచే నేరుగా ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు, దళారుల ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాధితుల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తోందని స్పష్టం చేశారు. ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకే ప్రతి సోమవారం నేరుగా అర్జీలను స్వీకరిస్తూ 'ప్రజావాణి' నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉప్లూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

122 మందికి పరీక్షలు, 33 మందికి కాటరాక్ట్ గుర్తింపు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 07:

కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామ బలరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్‌పల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరానికి గ్రామీణుల నుంచి విశేష స్పందన లభించింది.

ప్రముఖ కంటి వైద్య నిపుణులు లయన్ డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో మొత్తం 122 మందికి కంటి పరీక్షలు చేయగా, వారిలో 33 మందికి మోతిబిందు (కాటరాక్ట్) శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఆపరేషన్ అవసరమైన వారిని ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించి, ఉచితంగా శస్త్రచికిత్స చేయించి తిరిగి సురక్షితంగా గ్రామానికి చేర్చుతామని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యులు బస వేణుగోపాల్ యాదవ్, సర్పంచ్ శైలేందర్ మాట్లాడుతూ.. గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. ప్రజలు ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జెల్ల సదానంద్, ఉప సర్పంచ్ తక్కురి ముత్యం, శిబిరం ఇంచార్జ్ లయన్ హనుమంతరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తెడ్డూ రమేష్, కార్యదర్శి హైమద్, కోశాధికారి సుంకరి విజయ్ కుమార్, డిస్ట్రిక్ చైర్మన్ లుక్కా గంగాధర్, సభ్యులు సున్నం మోహన్, చింత ప్రదీప్, బద్దం రాజశేఖర్, పిప్పెర అనిల్, ఏలేటి మోహన్ రెడ్డి, గ్రామ ప్రతినిధులు డాక్టర్ నరేష్, బద్దం తిరుపతి రెడ్డి, సాధుల్లా, ఆంజనేయులు, శ్రీనివాస్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కెకె కమిటి ముంబై ఉద్యమకారులను అక్కున చేర్చుకోవాలి

- కూర్మ సంఘం నేత రామచందర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 07:

తెలంగాణ సాధనలో ముంబైకర్లు ముఖ్య భూమిక నిర్వహించిన ఘనత ఉందని, అనాడు ముంబైలో చంద్రబాబు నాయుడికి నల్ల జెండాలతో నిరసన తెల్పి, తమ ప్రత్యేక రాష్ట్ర సాధన అక్షాంక్షను ప్రపంచానికి చాటామని, అయితే కెకె కమిటి వారు తమ ముంబై ఉద్యమకారులను అక్కున చేర్చుకోవాలంటూ ముంబై కూర్మ సంఘం (ఖార్ బాంద్రా) అధ్యక్షుడు జూకంటి రామచందర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ముంబై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంటిజెఏసి), ముంబై కూర్మ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఖార్ అడ్డా వద్ద ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కూర్మ సంఘం నాయకులు, ఎంటిజెఏసి ప్రతినిధులు కెకె కమిటి సూచించిన అంశాలపై సవిస్తరంగా చర్చ సాగించారు. తాము అన్ని విధాల ప్రూఫ్ లతో ఉన్నామని, త్వరలో హైదరాబాద్ వెళ్ళి కెకె కమిటీని సంప్రదించనున్నామని ఎంటిజెఏసి కో-కన్వీనర్ నారపాక లక్ష్మణ్ మహరాజ్ ఈ సందర్భంగా ప్రకటించారు. సమావేశంలో కూర్మ సంఘం ఉపాధ్యక్షులు గవ్వల చిన్న శ్రీనివాస్, మోతె సిద్ధులు, కార్యదర్శి అనీల్ కెమిడి, సహాయ కార్యదర్శి బంటు శ్రీనివాస్, మరాఠీ వెంకటేష్, కాలేపల్లి మల్లేష్, జి.బాలనర్సయ్య, ఒగ్గు శ్రీనివాస్, మల్లెల సురేశ్, కె.రామచందర్, ఎంటిజెఏసి నేతలు రమేష్ చౌవల్, కాశయ్య మహరాజ్, ఎల్దీ రఘునాథ్ పద్మశాలి, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

- నిజామాబాద్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డీఎస్పీ భారీ ధర్నా

-రూ.14 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గం

- అక్టోబర్ లోపు ఇవ్వకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధమే: డా. విశారదన్ మహారాజ్

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 07:

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెం ట్ బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మండిపడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.

ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ కలెక్టర్ చిరంజీవులు, జస్టిస్ ఈశ్వరయ్య, డీఎస్పీ అధినేత డా.విశారదన్ మహారాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గమన్నారు.

వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేదు బకాయిల విడుదల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎంఆర్ఓలకు వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం వల్లే ఈ భారీ ధర్నాకు పిలుపునిచ్చినట్లు నేతలు తెలిపారు. తక్షణమే నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులంతా పోరాటానికి సిద్ధం కావాలి ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచి అక్టోబర్ నెల లోపు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, లేనివక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఉధృతమైన పోరాటం (యుద్ధం) చేయడానికి సిద్ధం కావాలని డా.విశారదన్ మహారాజ్ పిలుపు నిచ్చారు. ఈ హక్కుల పోరాటంలో విద్యార్థులంతా పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ మహా ధర్నాలో డీఎస్పీ రీజినల్ ఇంచార్జ్ సుమన్, బీసీ,ఎస్సీ,ఎస్టీ- జేఏసీ జిల్లా అధ్యక్షుడు రామా గౌడ్, జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు మహిపాల్, అనేక జిల్లాల, మండలాల నాయకులు విద్యార్థి-విద్యార్థినులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ

రామయంపేట సెప్టెంబర్ 7 (ప్రజా కలం ప్రతినిధి)

వాల్మీకి బోయ సమాజం ఆధ్వర్యంలో వెంకటాపూర్‌లో శ వాల్మీకి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 4న గణపతి గణపతి పూజ, పుణ్యాహ వాచనం, మండప పూజ, కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించగా, సెప్టెంబర్ 5న మహాశాల ప్రవేశం, హోమాలు, వాస్తు రామాయణం కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబర్ 6న వాస్తు రామాయణం, హోమాలు నిర్వహించి, సెప్టెంబర్ 7న వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి ఆశయాలు, బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన ధర్మమార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠతో వెంకటాపూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని తెలిపారు. వాల్మీకి బోయ సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధిం చాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్ర మానికి గ్రామ ప్రజలు, వాల్మీకి బోయ సంఘం నాయకులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

స్పీకర్‌పై అసభ్య పదజాలం, బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలి

- బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ

బొమ్మలరామారం,సెప్టెంబర్ 07 (ప్రజా కలం)

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి అసభ్య పదజాలం ఉపయోగిస్తూ మాట్లాడిన బీఆర్ఎస్ నేతల తీరు సరికాదని మండల పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ స్పీకర్ పదవికి,శాసనసభ గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. స్పీకర్‌ను అవమానించిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముంబై అంధేరీలో ఘనంగా గంగపుత్రుల బోనాల పండుగ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 07:

ముంబై గావ్ దేవి గంగపుత్ర బెస్త సంఘం- అంధేరీ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పశ్చిమ అంధేరీ డోంగరి ప్రాంతంలో గల పురాతన ఎల్లమ్మ దేవి గుట్ట చుట్టూ మహిళలు నెత్తిపై బోనాలు ధరించి ముందుకు సాగారు. పురుషులు, పిల్లలు, స్త్రీలు డప్పులతో క్రమశిక్షణలో ఊరేగింపు సాగింది. తమ ప్రియతమా గావ్ దేవికి /ఎల్లమ్మ దేవికి మొక్కులు

చెల్లించుకున్నారు. ఈ ప్రాంతంలో గత కొన్నేళ్ళ నుంచి తెలంగాణ నుంచి మరిముఖ్యంగా నల్గొండ, యాదాద్రి, వరంగల్, యాదగిరి తదితర జిల్లాల నుంచి వచ్చి బస చేసిన వారు ఉండడం విశేషం. అయితే ఈ బోనాల పరంపర గత 65ఏళ్ల నుంచి తన తండ్రి తదుపరి తాను కొనసాగిస్తున్నామని ముంబై గావ్ దేవి గంగపుత్ర బెస్త సంఘం- అంధేరీ అధ్యక్షులు మంగిలిపెల్లి శ్రీనివాస్ గంగపుత్ర తెల్పారు. ఈ వైభవశాలి పండుగలో సుక్కల వీరయ్య, ఇటికెల నాగయ్య, సంజేయు బాలగోని, బెరగల నర్సయ్య, మహిళ మండలి నాయకురాలు మంగిలిపెల్లి రేణుకదేవి, అంబటి నాగమ్మ, పూస బాలమణి, కడారి కౌరమ్మ, అంబటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

గజ్వేల్ అభివృద్ధిని ఆపితే ఊరుకునేది లేదు

- పెండింగ్ పనులకు రూ.180 కోట్లు విడుదల చేయాలి

-420 హామీలు, 6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు అమలు చేయాలి

-గజ్వేల్ ప్రజావాణిలో ఆర్డీవోకు బీఆర్ఎస్ వినతిపత్రం

గజ్వేల్:07 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలు,13 డిక్లరేషన్లను వెంటనే అమలు చేయాలని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం గజ్వేల్ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.180 కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో రింగ్‌రోడ్డు పనులను పూర్తి చేయడంతో పాటు అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వాసులకు పెండింగ్ ప్యాకేజీలు, ప్లాట్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాలనీలో స్మశానవాటిక, ఖబ్రస్తాన్‌కు అవసరమైన భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యేలపై దాడిని ఖండించిన వంటేరు ప్రతాప్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని వంటేరు ప్రతాప్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై, ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలపై పోలీసు బలంతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 420 హామీలు,6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లను అమలు చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్,వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు,పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా,మాజీ జెడ్పీటీసీ మల్లేశం,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు, సర్పంచులు,ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి మాదిగ సంక్షేమ సంఘ నాయకులు సంధిగారి నర్సింగరావు పుట్టినరోజు వేడుకలు

మల్కాజిగిరి,సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి మాదిగ సంక్షేమ సంఘ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంధిగారి నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి లోని వారినివాసంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాదిగ సంక్షేమ సంఘం నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి లో మాదిగ సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్న నాయకులు నర్సింగ్ రావు అని రానున్న రోజుల్లో జాతి కోసం మరిన్ని సేవలు అందించాలని మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కేశపాగ రామచందర్ మాదిగ, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,జీలుగు కృష్ణ,బి సోమరాజు, అర్జున్,చందర్,గోవింద్ ఎల్లేష్,సుదర్శన్, సంతోష్,రామగల గణేష్,రాజు, కుమార్, రావోలు ఆనంద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీగా మంద భాస్కర్ మాదిగ

మల్కాజిగిరి,సెప్టెంబర్ 07,(ప్రజా కలం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా మల్కాజిగిరి నియోజకవర్గం మౌలాలి డివిజన్ భరత్ నగర్ కు చెందిన మంద భాస్కర్ మాదిగ నియమితులైనట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ చెన్నయ్య ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో అధిక జనాభా ఉన్న ఎస్సీల కోసం పార్టీలో

ఎస్సీ సామాజిక వర్గంలో కూడా ఎన్నో ఉద్యమాలు చేసి ఉన్నామని పార్టీ కోసం ఎస్సీ వర్గాల కోసం పార్టీ ఆదేశాల మేరకు మైనంపల్లి హనుమంతరావు సూచనలతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టడానికిబు సహకరించినటువంటి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు జిల్లా,రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం

మల్కాజిగిరి,సెప్టెంబర్07 (ప్రజా కలం ప్రతినిధి):

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు

చెందిన బీఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి చేరుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ మల్కాజిగిరి ప్రజావాణిలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వృద్ధులకు పింఛన్లు అందించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఇతర సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీశ్ గౌడ్,మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, రాము యాదవ్, చిన్న యాదవ్, టీఆర్ఎస్‌వీ నర్సింగ్, ప్రభాకర్ గౌడ్, కేబుల్ రమేష్, కిట్టు, ఉపేందర్, అనితలక్ష్మి ఆనంద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి రోజులు -వాగ్దానాలు ఎన్నో

అమలు మాత్రం శూన్యం...!?

- ఆటో కార్మికులకు రూ.24 వేల బకాయి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం
- హామీలతో గద్దెనెక్కి,అమలులో చేతులెత్తేశారు!
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి

మెదక్ సెప్టెంబర్ 07(ప్రజాకలం ప్రతినిధి)

ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి.అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా పద్మ దేవేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి అకిరెడ్డి. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిల్ల ఆంజనేయులు, కౌన్సిలర్ల, బీఆర్ఎస్ శ్రేణులు, ఆటో డ్రైవర్లు భారీ ఆటో, బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ వ్యవసాయ మార్కెట్ కమాన్ నుంచి కలెక్టరేట్ వరకు ఆటోలతో ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.12 వేల జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మరిచిపోయిందని విమర్శించారు. నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.12 వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని అన్నారు. దీంతో ఒక్కో ఆటో కార్మికుడికి రూ.24 వేల బకాయి పడిందని పేర్కొన్నారు.

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళలు, నిరుద్యోగులు, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు. హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని.. ప్రజలు, నిరుద్యోగులు, ఆటో కార్మికుల పక్షాన మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రూ.12 వేల జీవనభృతి, మహిళలకు రూ.2,500 సాయం, ఆటో కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సాయం సహా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ--మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

"హామీలన్నీ ఎక్కడ రేవంత్‌రెడ్డీ?

-విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు!"
-రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి..
-యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి: వంటేరు ప్రతాప్‌రెడ్డి
-గజ్వేల్‌లో విద్యార్థులతో బీఆర్ఎస్ భారీ ర్యాలీ..
-సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామాకు డిమాండ్

గజ్వేల్:07 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం నుంచి వేలాది మంది విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు.వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనలో విద్యారంగం తీవ్రంగా దెబ్బతిన్నదని ఆరోపించారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసిందని విమర్శించారు.మూడేళ్ల పాలనలో ఐదు లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా యువత జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు.

రూ.12 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి

పేద విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని వంటేరు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రూ.12 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని,వాటిని చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్కూటీల పంపిణీ,రూ.4 వేల నిరుద్యోగ భృతి,యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు, విదేశీ విద్యా పథకం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

జీఓ 97ను రద్దు చేయాలి

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా ఉన్న జీఓ 97ను వెంటనే రద్దు చేయాలని వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటీకరణ వైపు అడుగులు వేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు.25 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని, టెట్ పేరుతో కాలయాపన చేయకుండా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే విద్యారంగానికి పెద్దపీట

బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లో పెండింగ్ పనులను పూర్తి చేసి, మౌలిక వసతులను మెరుగుపరుస్తామని వంటేరు ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారు. హాస్టల్ వసతులను పెంచడంతో పాటు విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి నాణ్యమైన పోషకాహారం అందిస్తామని తెలిపారు.ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్,వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ జెడ్పీటీసీ పంగా మల్లేశం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్వి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

తుక్కుగూడ ప్రైమ్ కేర్ ఆస్పత్రి పై కేసు నమోదు చేసి సీజ్ చేయాలి

- ఇంత జరుగుతున్న ఆస్పత్రిని డిఎంహెచ్ఓ ఎలాంటి విచారణ జరపకపోవడం శోచనీయం
- శిరీష హత్య ఘటనపై ప్రైమ్ కేర్ ఆసుపత్రి ముందు జనసేన ధర్నా
- శిరీష హత్య జరిగిన ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జనసైనికుల డిమాండ్
- రెండు రోజుల్లో హాస్పిటల్ సీజ్ చేయకపోతే పెద్దఎత్తున పోరాటం చేస్తాం
-జనసేన నాయకుడు సినీ హీరో అల్లాడి తనీష్

మహేశ్వరం, సెప్టెంబర్ 06,(ప్రజా కలం)

తుక్కుగూడ ప్రైమ్ కేర్ ఆస్పత్రి పై కేసు నమోదు చేసి సీజ్ చేయాలని జనసేన నాయకుడు సినీ హీరో అల్లాడి తనీష్ అన్నారు. హైదరాబాద్ లో దారుణ హత్యకు గురైన గిరిజన యువతి వూకే శిరీషకు న్యాయం జరగాలంటే ప్రైమ్ కేర్ హాస్పిటల్ ను శాశ్వతంగా సీజ్ చేయాల్సిందేనని సినీ హీరో, జనసేన పార్టీ రాష్ట్ర నేత హీరో అల్లాడి తనీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో నర్సుగా పనిచేస్తున్న వూకే శిరీష దారుణ హత్యకు గురైన ఘటనపై ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు మౌన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాడి తనీష్ మాట్లాడుతూ.. ఎక్కడో మారు మూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ తన తల్లిదండ్రులను చక్కగా చూసు కోవాలనే ఉద్దేశంతో ఎంతో కష్టపడి చదివి నర్సుగా ఉద్యోగం చేస్తోం దన్నారు. అలాంటి శిరీష దారుణంగా హత్యకు గురవడం మనసును ఎంతో కలిచివేసిం ద న్నారు. నిండు నూరేళ్లు నిండకుండానే చిన్న వయసులోనే హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా శిరీష మృతి చెందడం బాధాకరమ న్నారు. హాస్పిటల్ కి వచ్చిన రోగులను ప్రేమతో, ఆప్యాయతతో పలకరించి ఆరోగ్యం బాగయ్యే వరకు సేవలు చేసే శిరీష మృతి పట్ల ఏమీ పట్టనట్లు యాజమాన్యం వ్యవహరిం చడం దారుణమన్నారు.

డిమాండ్లు: 1. హత్య జరిగిన ప్రైమ్ కేర్ హాస్పిటల్ ను తక్షణమే సీజ్ చేయాలి. 2. ఆసుపత్రి యాజమాన్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరపాలి. 3. ఎఫ్ఐఆర్ లో హాస్పిటల్ యాజమాన్యం పేరును చేర్చాలి. మరో రెండు రోజుల్లో ఆసుపత్రిని సీజ్ చేయకపోతే జనసేన పార్టీ పక్షాన ఆసుపత్రి ముందు మరింత పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శిరీషకు న్యాయం జరిగే వరకు జనసేన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం పహాడీషరీఫ్ పోలీసులు వచ్చి ధర్నాను విరమిం చాలని కోరారు. దీనిపై స్పందించిన జనసేన నేతలు.. శిరీష హాస్పిటల్ క్వార్టర్స్ లోనే హత్యకు గురైతే కనీసం ఎఫ్ఐఆర్ లో హాస్పిటల్ పేరును చేర్చకపోవడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ యాజమాన్యం పేరు ఎఫ్ఐఆర్ లో చేరిస్తేనే ధర్నా విరమిస్తా మని తెలపడంతో పోలీసులు అందుకు అంగీకరించడంతో తాత్కాలికంగా ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమం లో జనసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రేమ్ గాంధీ, శ్రీకాంత్, రాజు నాయక్, డి. చెన్నకేశవులు, ఎం. శివ కుమార్, హైందవ్ రెడ్డి తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని శిరీష కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణికి వెల్లువెత్తిన అర్జీలు

- ఐడీఓసీలో 190 దరఖాస్తులు.. మండలాల్లో 126.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 07 (ప్రజా కలం ప్రతినిధి) : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు

పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 190 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో 6, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 4 దరఖాస్తులు వచ్చాయి. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించారు. బోయినపల్లిలో 24, చందుర్తిలో 2, ఇల్లంతకుంటలో 9, గంభీరావుపేటలో 8, కోనరావుపేటలో 5, ముస్తాబాద్‌లో 12, రుద్రంగిలో ఎలాంటి దరఖాస్తులు రాలేదు. తంగళ్లపల్లిలో 32, వీర్నపల్లిలో 9, వేములవాడ అర్బన్‌లో 2, వేములవాడ రూరల్‌లో 11, ఎల్లారెడ్డిపేటలో 12 దరఖాస్తులు అందాయి,ప్రజలు ప్రతి సోమవారం ఐడీఓసీతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అందిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోకి మార్చాలి

- రాష్ట్రంలో ఎక్కువ జనాభా శాతం కలిగిన ముదిరాజులు
- రేవంత్ రెడ్డి పై నమ్మకం విశ్వాసం ఉంది ముదిరాజులకు న్యాయం చేయాలి
- ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్

మహేశ్వరం, సెప్టెంబర్ 07,(ప్రజా కలం)

సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా తీవ్రంగా వెనుకబడి ఉన్న ముదిరాజ్ కులస్తులను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోకి మార్చాలని ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ముదిరాజ్ లను బీసీ-ఏ లోకి చేర్చాలని కోరారు.

జనాభాకు తగ్గ ప్రాతినిధ్యం లేదు:

రాష్ట్రంలోనే మూడో అతిపెద్ద సామాజిక వర్గంగా, బీసీల్లో రెండో పెద్ద కులంగా ఉన్న ముదిరాజ్ లు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 7.4 శాతం ఉన్నారు, అంటే దాదాపు 60 లక్షల మంది వరకు ఉన్నారని, గణాంకాలు చెబుతున్నా విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యంలో తగిన వాటా దక్కడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 వేల మత్స్యకార సొసైటీల్లో 3,200 సొసైటీలు ముదిరాజ్ ల చేతుల్లోనే ఉన్నప్పటికీ, ఆర్థికంగా వారు నిలదొక్కుకోలేకపోతున్నారని తెలిపారు. పేదరికం కారణంగా ముదిరాజ్ బిడ్డలు కనీస డిగ్రీ కూడా పూర్తి చేయలేని పరిస్థితిలో ఉన్నారని, సాంకేతిక విద్య అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు.

బీసీ కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయాలి:

ఇది ఎవరికీ వ్యతిరేకమైన డిమాండ్ కాదని, సామాజిక న్యాయం కోసం చేస్తున్న న్యాయమైన పోరాటమని స్పష్టం చేశారు. ముదిరాజ్ సమాజం యొక్క సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై బీసీ కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం నిర్వహించాలని కోరారు. జనాభా, ఉద్యోగాలు, విద్య, ఆర్థిక స్థితి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, రాజ్యాంగబద్ధమైన విధానంలో న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని, కోర్టుల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యం కల్పించి, భావితరాలకు న్యాయం చేయాలని, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఈ వర్గం అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సర్పంచులపై దాడులను ఖండించిన రూరల్ సర్పంచుల ఫోరం

వేములవాడ, సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి) : రాష్ట్రంలో సర్పంచులపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వేములవాడ రూరల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జంకె మధు తెలిపారు,ప్రజల చేత ప్రజల కోసం ఎన్నికైన సర్పంచులను గ్రామాల్లో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు,

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్న సర్పంచులు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పలుచోట్ల సర్పంచులపై దాడులు జరగడం బాధాకరమన్నారు,సర్పంచులపై జరుగుతున్న దాడుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, సర్పంచులకు ప్రభుత్వం తరఫున భద్రత కల్పించాలని కోరుతున్నట్లు జంకె మధు తెలిపారు.

పోలీసుల తీరుపై బీఆర్ఎస్ భగ్గు

నల్ల దుస్తులపై ఆంక్షలేంటి?..
పటాన్‌చెరు జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ధర్నా

పటాన్‌చెరు, సెప్టెంబర్ 7 (ప్రజా కలం) ప్రతినిధి

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం నేరమా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వ చర్యలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..

22(ఏ)పై బీఆర్ఎస్ వార్!..

-భూముల సమస్య పరిష్కరించకపోతే సచివాలయం ముట్టడి చేస్తాం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 7 (ప్రజా కలం) ప్రతినిధి :అమీన్‌పూర్ మండలంలో ఏళ్లుగా కొనసాగుతున్న 22(ఏ) నిషేధిత భూముల సమస్యను వెంటనే పరిష్కరించి, బాధితుల భూములను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఉప కమిషనర్ ప్రదీప్ కుమార్, మండల తహసీల్దార్ వెంకటేష్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, కేసీఆర్, కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సూచనల మేరకు ఆరు రోజులుగా ప్రజా సమస్యలపై నిరసనలు చేపట్టినట్లు తెలిపారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, ఆరు హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లు, అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు అప్రజాస్వామికం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 07(ప్రజా ప్రతినిధి):

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసనగా అసెంబ్లీకి వెళ్తున్న సందర్భంగా వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గౌతమ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్, జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం వాణినగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని పేర్కొన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధి రాములు,మేకల రాము యాదవ్,మండలి చిన్న యాదవ్,విద్యార్థి విభాగం నాయకులు రామచర్ల నర్సింగ్, ప్రభాకర్ గౌడ్,బిక్షపతి, నాగేష్ గౌడ్,ప్రసాద్, మాశెట్టి అనిల్,నరహరి, శంకర్,హబీబ్,విజయ్, అనిత,లలిత,జ్యోతి, కవితతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

420 హామీలపై బీఆర్ఎస్ సమరం!

-1000 రోజులు గడిచినా హామీల అమలేది?..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 7 (ప్రజా కలం) ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల అమలుపై బీఆర్ఎస్ పోరుబాట కొనసాగిస్తోంది. హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పటాన్‌చెరు పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్‌కు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు..

అసెంబ్లీ వద్ద సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల తీరును ఖండిస్తూ

- తుక్కుగూడలో బీఆర్ఎస్ భారీ నిరసన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం
- తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య
- యూత్ అధ్యక్షులు సామెల్ రాజు

మహేశ్వరం, సెప్టెంబర్ 07,(ప్రజా కలం)

తెలంగాణ అసెంబ్లీ వద్ద మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ, తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. తుక్కుగూడ పాత బస్‌స్టాప్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అసెంబ్లీ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, ముఖ్యంగా మాజీ మంత్రి, మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని తోసివేయడం, జుట్టు పట్టుకొని ఈడ్చుకెళ్లినట్లు వచ్చిన ఘటనలు అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ''మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా ఇలాంటి ప్రవర్తనకు పాల్పడటమేనా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం?'' అని నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య,యూత్ అధ్యక్షులు సామెల్ రాజు, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, నాయకులు సురేష్, వెంకట్రాజిరెడ్డి, మహిళా నాయకురాలు శ్రీలత ఉప్పునుంతల శ్రీనివాస్, యాదగిరి, ఉద్యమకారుడు హరికృష్ణ రెడ్డి, బంటు రమేష్, శ్రీనివాస్, రాజు, శివ, సింహారెడ్డి, సోషల్ మీడియా శివ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా

- వెంటనే రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలి
- అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల తీరును ఖండించిన
- తెలంగాణలో మహిళ ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు రక్షణ ఉంటుందా
- హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్

మహేశ్వరం, సెప్టెంబర్ 06,(ప్రజా కలం) :కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజు ప్రారంభమౌతున్న సందర్భంగా మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై పోలీసుల తీరు పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సీనియర్ నాయకురాలైన సబితా ఇంద్రారెడ్డి పైన పోలీసులు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని మహిళా ఎమ్మెల్యే పైనే పోలీసుల ప్రవర్తిస్తే ఇక రాష్ట్రంలో ఉన్న సామాన్య మహిళల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా ప్రజాపాలన అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు చేసిన పనికి రాష్ట్రంలో ఉన్న సభ్య సమాజం సిగ్గు పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన తీరుకు సిగ్గుపడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సబితా ఇంద్రారెడ్డికి బహిరంగంగా క్షమావణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు నైతిక విలువలతో ఉండాలని నీచ రాజకీయాలు చేయకూడదని అని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు

- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన
- దెబ్బడగూడ మాజీ సర్పంచ్ డ్యారంగుల జంగయ్య

కందుకూరు, సెప్టెంబర్ 07,(ప్రజా కలం) :అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జరిగిన అవమానంపై బీఆర్ఎస్ ఆగ్రహం అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడంతో పాటు, తెలంగాణ తొలి మహిళా మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులు అనుచితంగా వ్యవహరించిన తీరును ఖండిస్తూ మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దెబ్బడగూడ మాజీ సర్పంచ్ డ్యారంగుల జంగయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి, బాచుపల్లి ఉపసర్పంచ్ ఎగిరిశెట్టి నరేష్, వనం రాఘవేందర్ ,అనెగౌని రాఘవేందర్ గౌడ్ ,రావిచెట్టి శ్రీనివాస్ వార్డు సభ్యులు అంజాద్ ,తాళ్ల నరేందర్, నీలం బాబు, అరుణ్ కొర్ర రాజేష్ , భాస్కర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లైసెన్సును రద్దు చేయాలి

- ప్రైమ్ కేర్ హాస్పిటల్ పై కేసు నమోదు చేసి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- గిరిజన బిడ్డకు అన్యాయం జరిగితే ప్రతిపక్షాల మౌనం ఎందుకు...?
- ఈ ఘటనలో పాత్రధారులు సూత్రధారులు ఎవరో బయట పెట్టాలి
- ఈ కేసు విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారా..
- ఏఐటీసియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్

మహేశ్వరం, సెప్టెంబర్ 07,(ప్రజా కలం)

తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లైసెన్సులో రద్దు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీసియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ అన్నారు. ఒక గిరిజన బిడ్డకు ఇంత అన్యాయం జరిగితే రాజకీయ పార్టీలు మహిళా సంఘాలు ట్రైబల్ సంఘాలు ప్రశ్నించే గొంతుకలు మౌనంగా ఉండడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక గిరిజన బిడ్డ ఆదివాసి ఆమె వెనుక ఎవరూ లేరని ఎవరు పట్టించుకోరని అంతా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇంత దారుణం జరిగిన ఇన్ని రోజులు గడుస్తున్నా గిరిజన బిడ్డకు ఇప్పటి వరకు న్యాయం జరగకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఏం జరిగింది ఏం జరుగుతుంది అనలు విషయాన్నీ పోలీసులు దాచిపెడుతున్నారని అనుమానం కలుగుతుందన్నారు. కేసు వేగవంతం చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి విచారణ చేసి ఎందుకు జరిపించడం లేదని అని అన్నారు. దీని వెనుక ఎవరైనా ఉన్నారా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

ఆసుపత్రి నిర్లక్ష్యం కారణంగా ఒక గిరిజన బిడ్డకు ఘోరమైన అన్యాయం జరిగిందని అయినా ఆస్పత్రి యజమాన్యం ముందుకు రాకపోవడం న్యాయం చేయకుండా అక్కడ ఏమి జరగనట్టు ఆస్పత్రి మామూలుగా నడవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు నిర్లక్ష్యంగానే చేస్తున్నారని దీనిపై అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు సోషల్ మీడియా ప్రతి ఒక్కరు గొంతు ఎత్తి గిరిజన బిడ్డకు న్యాయం చేయాలని వరకు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరొక ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా ఆస్పత్రి యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

దళిత స్పీకర్‌ను అవమానిస్తారా..

-గౌరవ సభను కౌరవ సభగా మారుస్తారా? -అసెంబ్లీ సాక్షిగా వీధి రౌడీల్లా ప్రవర్తించారు..

-బీఆర్ఎస్ నేతల తీరుపై సర్దార్ ఖాన్, మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సమీర్ ఫైర్

గజ్వేల్: 07సెప్టెంబర్ 2026(ప్రజా కలం ప్రతినిధి) అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభావతిని పరుష పదజాలంతో దూషించడం,పోలీసులపై దాడికి ప్రయత్నించడం వంటి ఘటనలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సమీర్ మండిపడ్డారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభావతిపై పరుష పదజాలం ఉపయోగించారని ఆరోపించారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు 'డ్రామారావు', 'అగ్గిపెట్టే రావు'లు వీధి రౌడీల మాదిరిగా వ్యవహరిస్తూ పోలీసులపై దాడికి ప్రయత్నించారని విమర్శించారు.గౌరవ సభను కౌరవ సభగా మార్చేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

దళితులపై బీఆర్ఎస్‌కు ఎందుకంత విపక్ష?

దళితులంటే బీఆర్ఎస్‌కు గిట్టదని సర్దార్ ఖాన్,సమీర్ ఆరోపించారు. గతంలో జరిగిన నేరెళ్ల, మరియమ్మ ఘటనలను ప్రస్తావిస్తూ దళితుల పట్ల గత ప్రభుత్వాల వైఖరిని ప్రజలు గమనించారని అన్నారు.ప్రస్తుతం సభాపతిగా ఉన్న దళిత నాయకుడిని అవమానించేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరు రాష్ట్ర ప్రజల దృష్టిలో ఉందని పేర్కొన్నారు.

బకాయిలు మీ హయాంలో.. బురద మాపై ఎందుకు?

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని వారు ఆరోపించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచి,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.బీఆర్ఎస్ పాలనలో దాదాపు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోలేదా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,016 నిరుద్యోగ భృతి ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని తెలంగాణ యువత ఇంకా మర్చిపోలేదని అన్నారు.గజ్వేల్ నియోజకవర్గంలో కొంతమంది బీఆర్ఎస్ నేతలు తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు విద్యార్థులపై కపట ప్రేమ చూపిస్తూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే,ప్రతిపక్ష నేతలు తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల మాయమాటలను నమ్మకపోవడం వల్లే తెలంగాణ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని సర్దార్ ఖాన్,సమీర్ ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ వహీద్,మాజీ ఉపసర్పంచ్ జహీర్, సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్,గాడిపల్లి శ్రీనివాస్,ఊడెం శ్రీనివాస్‌రెడ్డి,కుంట్ల లక్ష్మారెడ్డి, తంజీముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మతిన్, జాంగిర్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఆజార్, సమీర్,అజీముద్దీన్, చెప్పాల శేఖర్, శివారెడ్డి, హాసన్,భాస్కర్, శ్రావణ్, మహమ్మద్ షకీల్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దళితులపై నోరుజారుడేనా..

-స్పీకర్‌పై తాత మధు వ్యాఖ్యలు దురహంకారానికి నిదర్శనం.

- బీఆర్ఎస్ తీరుపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఫైర్.

వేములవాడ, సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి) :

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను వ్యక్తిగతంగా దూషించడం కేవలం రాజకీయ విమర్శ కాదని, దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యగా అభివర్ణించారు. "కేసీఆర్‌గారూ అమ్మకు, ఆడబిడ్డకు, దళితులకు మీ పార్టీ ఇచ్చే గౌరవం ఇదేనా?" అంటూ ప్రశ్నించారు. దళిత సీఎం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. దళితుల సంక్షేమం గురించి మాట్లాడే ముందు గతంలో ఇచ్చిన హామీలపై ఆ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులను ఓట్ల కోసం ఉపయోగించుకోవడం, అధికారంలో ఉన్నప్పుడు హామీలను విస్మరించడం, ఇప్పుడు దళిత నాయకులనే అవమానించేలా మాట్లాడటం బీఆర్ఎస్ వైఖరిని చాటుతోందని పుల్కం రాజు అన్నారు. మహిళలు, దళితుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఏ రాజకీయ పార్టీ కూడా సమర్థించకూడదని పేర్కొన్నారు. తాత మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధిష్ఠానం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలానికి ప్రజాస్వామ్యంలో చోటు లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు సహా పలు వివాదాస్పద అంశాలపై ప్రజల్లో చర్చ జరిగిందని గుర్తుచేశారు. ప్రజల హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించడం పాలకుల బాధ్యత అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, దళితులు, మహిళలు, బలహీన వర్గాల గౌరవం కోసం పనిచేస్తోందని పుల్కం రాజు తెలిపారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే మాటలకు తెలంగాణ సమాజం తగిన సమాధానం చెబుతుందని ఆయన పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.

రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 07.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని వడ్డేపల్లి

సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్ అన్నారు. వడ్డేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రూ.15 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కరుణాకర్, గుట్ట, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తపటి సుధాకర్, నాయకులు నర్సింలు, శివ, దుర్గాప్రసాద్, ఆంజనేయులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.